

దీపావళి సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు సోమవారం సంచిక విలువడదు.. పునరదర్శనం మంగళవారం.

- ఎడిటర్

www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 02 | ఆదివారం | 8 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

కంచే చేనుమేసిన చందాన
కాంగ్రెస్ ప్రభుత్వ తీరు

బహిరంగ దోపిడీ.. క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలూ సరిపోవు

కాంగ్రెస్ దోపిడీకి రాహులే కొత్త పదం చెప్పాలె

కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల టెండర్లలోనూ పొంగులేటి కంపెనీకే ప్రయోజనం

1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెంపు

కేటీఆర్ మండిపాటు



రాష్ట్రంలో కంచే.. చేను మేసిన చందంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం.. సొంతవారికి దోచిపెడుతున్నదని నిప్పులు చెరిగారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు.

3

మూడేండ్లైనా చేసింది చెప్పలేకపోతున్నారు

కొడంగల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు కౌంటర్



ప్రతీ గ్రామంలో ప్రజలందరితో

సంక్రాంతి తర్వాత ప్రజాబలంతో మమేకం

గ్రామాల్లో పర్యటిస్తా... అన్ని జిల్లాలు తిరుగుతా

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు నేరుగా తెలుసుకుంటా

ఎల్‌నినో కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం

యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి

కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి

కేసీఆర్ కుటుంబం కమీషన్ల కక్కుర్తే కారణం

రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో పనులు

గడ్డం పెంచుకుంటే కేటీఆర్ రేవంత్ కాలేడు

తండ్రి అయినా కొడుకును మందలించాల్సింది

కాళేశ్వరంలో దొరికిపోయి మోదీకి మోకరిల్లారు


లగచర్ల రైతు మేళాలో రేవంత్‌రెడ్డి ప్రసంగం



ప్రజా దీవెన, వికారాబాద్ : సంక్రాంతి పండగ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రజాబలం అని కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటామని చెప్పారు. కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ప్రజాప్రతినిధి ప్రజల మధ్య

మిగతా 2 లో

ఆంధ్రప్రదేశ్ అన్నిజిల్లాల్లోనూ
అదరగొట్టిన కూటమి



పరిషత్ పోరులో 'అల్లూరి' మినహా అన్ని జిల్లాల్లో కూటమి కేక

కనీస స్థానాలూ దక్కించుకోలేని వైసీపీ

పలు జిల్లాల్లో ఒక్క జడ్పీటీసీ కూడా గెలవని వైనం

మండల పరిషత్‌లలోనూ అధికార కూటమి హవా

02

నాలో నేను తడబడ్డాను

రాజకీయాల రాకపై సోనియా

సంజయ్‌గాంధీ ఒత్తిడితోనే ఆ నిర్ణయం

రాజకీయాల్లోకి రావటంపై నాతో నేనే యుద్ధం చేశా.. భగవద్గీతే దారిచూపింది

ఫలితాన్ని ఆశించకుండా పనిచేయాలన్న గీతాబోధతో ముందడుగు వేశా

ద హిందూ, ద గార్డియన్ వార్తా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో సోనియాగాంధీ

తాను రాజకీయాల్లోకి రావాలా.. వద్దా? అన్న సందిగ్ధంలో ఉన్నప్పుడు.. భగవద్గీతే తనకు దారి చూపిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలిపారు. రాజకీయాల్లోకి రావటంపై తనలోతాను పెద్ద యుద్ధమే చేశానని చెప్పారు.

తొలగిన అడ్డంకులు

అడ్డంకులను తొలగించిన రాష్ట్ర రవాణా శాఖ

ఎన్వోసీ, ఈ-కేవైసీ అప్‌డేట్ కూడా సులువే

ఇతర రాష్ట్రాల వాహనాలను కొనుగోలు చేసే తెలంగాణ వాసులకు, మన రాష్ట్రంలో రిజిస్టర్ అయిన వాహనాలను ఇతర రాష్ట్రాల్లోని వారికి అమ్మేవారికి యాజమాన్య హక్కుల బదిలీలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించినట్టు తెలంగాణ రవాణాశాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు.



02

వరిధాన్యం నిల్వలకు వడివడిగా అడుగులు



02

తేమను నియంత్రించి, శుభ్రపరిచి నిల్వ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

జిల్లాల మధ్య జల జగడాలు

తొమ్మిది సర్వేలు చేసినా డిండికి నీళ్లు ఎక్కడి నుంచి తీసుకోవాలో చెప్పలేదు

ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామన్న సీఎం..

జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారు: కవిత

ప్రతీ గ్రామంలో ప్రజలందరితో

మొదటి పేజీ తరువాయి

ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగచర్ల-హకీంపేట హబ్‌లో మూడు రోజుల పాటు కొనసాగనున్న మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అందరం కలిసికట్టుగా ఎల్‌నినోను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరి పోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రైతులు ఆరుతడి పంటలు వేయాలని, వేరే పంటలు వేస్తే పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితి లేదని చెప్పారు. అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంచుకుని ఆధునిక సాగు పద్ధతులు పాటించాలన్నారు. తాండూరు కందిపప్పుకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందని, తాండూరు, కొడంగల్, పరిగి ప్రాంతాల జొన్నలు, సజ్జలు, కందులు, జొన్న రొట్టెలకు ప్రత్యేకత ఉందని, రైతులు అనుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటే ఒక్క తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "బావబామ్మర్దులు ఊర్ల మీద పడి అబద్ధాలు, అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మితే మట్టిపోసి అంబలి కాచుకున్నట్లే" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడడం వల్లే కరువు సమయంలో కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందని సీఎం ఆరోపించారు.

కేంద్రం జాతీయ ప్రాజెక్టు హోదా ఇస్తామన్నా లెక్కచేయకుండా కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్లను పక్కనబెట్టి, పేరు, ప్రాంతం, అంచనాలు మార్చి కాళేశ్వరం కట్టారన్నారు. "కాళేశ్వరం కట్టింది వాళ్లే.. కూలింది వాళ్ల హయాంలోనే" అన్నారు. మేడిగడ్డ వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, అన్నారం, సుందిళ్ల వద్దా లేదని, మరి ఈ బ్యారేజీలు గాడిదలు కాయడానికి కట్టారా అని ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో గేట్లు దించి, మూడు పంప్‌హౌస్‌లు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి నిండుతుందని, మేడిగడ్డలో 16 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోయగలమని వివరించారు. మేడిగడ్డ వద్ద ఎత్తిపోయక పోవడం వల్లే నీళ్లు ఏపీకి పోతున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అబద్ధమని, ఆ పార్టీ నేతలకు కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఆనాడు 'కాళేశ్వర్‌రావు'గా పొగిడించుకున్న హరీశ్‌రావు ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన తుపాకులగూడెం-దేవాదుల, జలయజ్ఞంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన రాజీవ్‌సాగర్ (ఇప్పటి సీతారామ) ప్రాజెక్టులే ఇప్పుడు లక్షల ఎకరాలకు నీరిస్తూ ఖమ్మం జిల్లా రైతులను ఆదుకుంటున్నాయని చెప్పారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణకు ఆదేశిస్తే, సీబీఐ విచారణ జాప్యం కోసం ఢిల్లీలో మోదీ ముందు మోకరిల్లింది మీరు కాదా అని బీఆర్ఎస్‌ను నిలదీశారు. పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లకు పైగా ఉన్నా పాలమూరులో ఒక్క సాగునీటి ప్రాజెక్టూ పూర్తి చేయలేదని, ఎస్ఎల్‌బీసీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతలు పూర్తిచేసి ఉంటే నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు.

22ఏపై అసెంబ్లీలో చర్చకు రండి

22ఏ భూములపై కొందరు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అసెంబ్లీలో చర్చకు వస్తే వాస్తవాలన్నీ ప్రజల ముందుంచుతామని సీఎం సవాల్ విసిరారు. డిసెంబరులో



రెండు మూడు రోజుల పాటు ఎల్‌నినో, కాళేశ్వరం, ప్రాణహిత నీళ్లపై చర్చకు అవకాశం ఇవ్వాలని వేదికపై ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కోరారు. చర్చకు కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ తమ తాతముత్తాతలను, చుట్టాలను వెంటబెట్టుకుని వచ్చినా అనుమతించాలని, అసెంబ్లీలోనే వాళ్ల సంగతి తేలుస్తామని అన్నారు.

గడ్డం పెంచితే రేవంత్ కాలేవు

కేటీఆర్‌పై సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కన్సల్టెంట్లతో ఫైవ్‌స్టార్ హోటల్లో సమావేశం పెడితే 'ఆ సార్‌కు గడ్డం ఉంది, నీకు లేదు' అని చెప్పారని, అందుకే ఇప్పుడు గడ్డం పెంచుతున్నారని ఎద్దేవా చేశారు. పులిని చూసి వాతలు పెట్టుకున్న నక్క కథ చెప్పి.. "పది జన్మలెత్తినా నువ్వు తారకరామారావువే గానీ రేవంత్‌రెడ్డివి కాలేవు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకునే ధైర్యం, నమ్మినవారి కోసం నిలబడే తత్వం ఉంటేనే రేవంత్‌రెడ్డి అవుతారు" అన్నారు. ఈ చిల్లర వేషాలేంటని కొడుకును కేసీఆర్ మందలించాలని సూచించారు. పదేళ్లలో ఇంటిల్లిపాదీ తెలంగాణను దోచుకుని లక్ష కోట్లు సంపాదించుకున్నారని, పీకల దాకా పాతిపెడితేనే వాళ్ల పాపాలు పోతాయని విమర్శించారు. ఖమ్మంలో గిట్టుబాటు ధర అడిగిన రైతులకు బేడీలు వేసిన సంగతిని ప్రజలు మరిచిపోలేదని, వరి వేస్తే ఉరేనన్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో వందల ఎకరాల్లో వరి పండించుకోలేదా అని ప్రశ్నించారు.

కొడంగల్‌కు కేసీఆర్ ద్రోహం

2009లో పాలమూరు ప్రజలు విఠల్‌రావును కాదని కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపారని, కానీ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల్లో ఒక్కటీ పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్, టేకుల్‌కోడ్ సిమెంట్ ఫ్యాక్టరీ, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను అడ్డుకున్నది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎకరాకు రూ.2 లక్షలు కూడా ఇవ్వలేదని, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఎకరాకు రూ.20 లక్షలు చెల్లించి భూసేకరణ పూర్తి చేశామని, ఇప్పుడు ఎత్తిపోతల పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ పనుల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలు సిగ్గుచేటన్నారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ఎన్నికైన ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పనిచేసిన తర్వాత ఈ ప్రాంతానికి మళ్లీ అంత పెద్ద అవకాశం ఇప్పుడే దక్కిందని, దాన్ని ప్రాంత అభివృద్ధికి వినియోగిస్తానని చెప్పారు.

దేశానికే తలమానికంగా కొడంగల్

ఢిల్లీ-నోయిడా, ముంబై-పుణె తరహాలో హైదరాబాద్-లగచర్ల మధ్య పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని, రూ.10 వేల కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభించబోతున్నామని సీఎం తెలిపారు. కొడంగల్ నుంచి అంతర్జాతీయ విమానాశ్రయానికి గంటలో చేరుకునేలా 250 అడుగుల వెడల్పుతో 80 కిలోమీటర్ల కొత్త రహదారికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. లగచర్ల భూముల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించినా, అభివృద్ధిని చూసి అదే రైతులు భూములిచ్చేందుకు ముందుకొస్తున్నారని చెప్పారు. 943.34 ఎకరాల కొడంగల్ ఇండస్ట్రియల్ హబ్‌లో భూసేకరణకు రూ.220 కోట్లు, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులకు రూ.441.91 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.

బిర్లాను లిమిటెడ్ ఫైబర్ సిమెంట్ బోర్డుల పరిశ్రమకు, ఈకో బామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ సంస్థ వెజిటబుల్ ఆయిల్స్ పరిశోధన యూనిట్‌కు కలిపి 96 ఎకరాలు కేటాయించామని, రూ.252.86 కోట్ల పెట్టుబడితో 535 ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. "మీకంటే నాకు ఆత్మ బంధువులు లేరు. పదేళ్లు రాజకీయాలకతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా" అన్నారు. అందరికీ ఆదివారం దీపావళి అయితే కొడంగల్‌కు ఒకరోజు ముందే వచ్చిందన్నారు. రైతు మేళాలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్య, వంశీకృష్ణ, గురునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లగచర్లలో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మేలు: స్పీకర్ ప్రసాద్ కుమార్

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. లగచర్లలో ఏర్పాటు చేయనున్న ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఆయిల్‌పామ్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ పరిశ్రమ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అన్నిజిల్లాల్లోనూ అదరగొట్టిన కూటమి

పరిషత్ పోరులో 'అల్లూరి'
మినహా అన్ని జిల్లాల్లో కూటమి కేక
కనీస స్థానాలూ దక్కించుకోలేని వైసీపీ
పలు జిల్లాల్లో ఒక్క జడ్పీటీసీ కూడా గెలవని వైనం
మండల పరిషత్‌లలోనూ అధికార కూటమి హవా
'పుర' సమరాన్ని మించిభారీ విజయం నమోదు
సుమారు 580 జడ్పీటీసీ స్థానాలు కూటమి ఖాతాలో
7 వేలకుపైగా ఎంపీటీసీ స్థానాల్లో కూటమి జెండా
పలు జిల్లాల్లో జడ్పీటీసీలు క్లీన్ స్వీప్
61 జడ్పీటీసీ, 1600 ఎంపీటీసీలకే వైసీపీ పరిమితం
'అల్లూరి' జడ్పీ మాత్రమే 'ఫ్యాన్' పార్టీకి దక్కే అవకాశం
అనేక జిల్లాల్లో బోణీ కూడా కొట్టని వైనం



'స్థానిక' సమరంలో కూటమి జైత్రయాత్ర కొనసాగుతోంది. మొన్నటికి మొన్న 'పుర' పోరులో గెలుపు హోరెత్తించిన కూటమి... పల్లెనాడిని పట్టే 'పరిషత్' ఎన్నికల్లోనూ విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలో 28 జిల్లాలు ఉండగా... 27 జడ్పీ పీఠాలపై కూటమి జెండా ఎగరడం ఖాయమైంది. గురువారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు మొదలైంది. పోస్టల్ బ్యాలెట్‌ల నుంచే కూటమి అభ్యర్థుల ప్రభంజనం కనపడింది. శ్రీకాకుళం నుంచి అనంతపురం దాకా... ఒక్క అల్లూరి జిల్లా మినహా రాష్ట్రమంతా ఇదే పరిస్థితి. అల్లూరి జిల్లా జడ్పీ పీఠం మాత్రమే వైసీపీ ఖాతాలో పడే అవకాశం కనిపిస్తోంది. ఇక ఇతర జిల్లాల్లో ఎక్కడా గౌరవనీయ స్థాయిలో జడ్పీటీసీ స్థానాలు దక్కించుకున్న దాఖలాలు లేవు. ఎంపీటీసీలదీ అదే పరిస్థితి. చివరికి... జగన్ సొంత గడ్డ పులివెందుల జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లోనూ వైసీపీ గల్లంతైపోయింది. శనివారం అర్ధరాత్రి సమయానికి అందిన సమాచారం మేరకు... రాష్ట్రంలోని మొత్తం 659లలో ఏకగ్రీవాలతో కలిపి దాదాపు 580 స్థానాలు కూటమి పరమయ్యాయి. వైసీపీ 61 స్థానాలతో సరిపెట్టుకుంది. ఇక... 9821 ఎంపీటీసీ స్థానాలకుగాను 2051 స్థానాలు ఏకగ్రీవం కాగా... 7767 స్థానాల్లో పోలింగ్ జరిగింది. వీటిలో 7వేలకుపైగా స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దాదాపు 1600 స్థానాలను వైసీపీ సొంతం చేసుకుంది. పలు స్థానాల్లో అర్ధరాత్రి తర్వాత కూడా కౌంటింగ్ కొనసాగుతోంది. 2021లో వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సమరంలో పల్నాడు జిల్లాలో టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్లు కూడా వేయనివ్వలేదు. ఇప్పుడు... ఆ జిల్లాలోని జడ్పీటీసీ స్థానాలన్నీ కూటమికే దక్కాయి. మార్కాపురం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ అదే సీన్! అక్కడా జడ్పీటీసీ పోరులో వైసీపీ బోణీ కొట్టలేకపోయింది. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కూటమి క్లీన్‌స్వీప్ చేసేసింది. అక్కడ 'పరిషత్'లో వైసీపీ ఉనికి శూన్యం! 'పరిషత్' పోరులో వైసీపీ కంచుకోటలను కూడా టీడీపీ బద్దలు కొట్టింది. జగన్ సొంత జిల్లా కడపలో 39 జడ్పీటీసీ స్థానాలకుగాను 37స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. వీటిలో పోలింగ్‌కు ముం దే 23 ఏకగ్రీవం కాగా... ఎన్నికలు జరిగిన మరో 14 స్థానాలను కూటమి అభ్యర్థులు సొంతం చేసుకున్నారు. వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గమైన పుంగనూరులోని చౌడేపల్లి, పులిచర్ల, రొంపిచర్ల, సోమల జడ్పీటీసీలను టీడీపీ కైవశం చేసుకుంది. సదుం జడ్పీటీసీ ఒక్కటి వైసీపీకి దక్కగా, పుంగనూరులో హోరాహోరీ పోరు నడుస్తోంది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో జగన్ మేనత్త గ్రామం గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి గెలిచారు. ఒకరకంగా చెప్పాలంటే... సార్వత్రిక ఎన్నికలకు మించి, మొన్నటి పురపోరుకు మించిన పరాజయం, పరాభవం వైసీపీ మూటగట్టుకుంది. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర... ఇలా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశంతోపాటు కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ అభ్యర్థుల ప్రభంజనం కనిపించింది. ఉమ్మడి కర్నూలు జిల్లా మాత్రమే వైసీపీకి అంతో ఇంతో ఊరటనిచ్చింది. జగన్‌తోపాటు వైసీపీ సీనియర్ నేతలు బలపరచిన వారు పరాజయాలను మూటకట్టుకున్నారు. ఉత్తరాంధ్ర వైసీపీకి పెద్దదిక్కుగా ఉన్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష ఓటమి చెందారు. ఎన్నికల్లో గెలుపొందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలు జెడ్పీ చైర్మన్, ఎంపీపీలను ఎన్నుకుంటారు. దీనికి షెడ్యూలు వెలువడాలి.

తొలగిన అడ్డంకులు

అడ్డంకులను తొలగించిన రాష్ట్ర రవాణా శాఖ

ఎన్వోసీ, ఈ-కేవైసీ అప్‌డేట్ కూడా సులువే

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఇతర రాష్ట్రాల వాహనాలను కొనుగోలు చేసే తెలంగాణ వాసులకు, మన రాష్ట్రంలో రిజిస్టర్ అయిన వాహనాలను ఇతర రాష్ట్రాల్లోని వారికి అమ్మేవారికి యాజమాన్య హక్కుల బదిలీలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించినట్టు తెలంగాణ రవాణాశాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వాహన్ సిటిజన్ సర్వీసెస్ పోర్టల్ ద్వారా మూడు కీలక సేవలను ఆన్‌లైన్‌లోనే పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తద్వారా వాహన యాజమాన్య బదిలీ (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్), ఇతర రాష్ట్రాలకు వాహనాన్ని తరలించేందుకు ఎన్వోసీ, వాహన యజమానుల ఈ-కేవైసీ అప్‌డేట్ డిజిటల్ విధానంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. యాజమాన్య బదిలీ ప్రక్రియ రెండు దశలుగా విభజించారు. ఆధార్ ఓటీపీ ద్వారా గుర్తింపును నిర్ధారించి కొనుగోలుదారు వివరాలు, సంబంధిత ఆర్టీవో కార్యాలయాన్ని ఎంపిక చేయాలి. దీంతో ఒక అప్లికేషన్ నంబర్ జనరేట్ అయి కొనుగోలుదారు మొబైల్‌కు చేరుతుంది.

కొనుగోలుదారులు చేయాల్సింది ఇదీ..

ఆ అప్లికేషన్ నంబర్ ఆధారంగా కొనుగోలుదారు తనవంతు ప్రక్రియను పూర్తి చేయాలి. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్ షిప్ (బయ్యర్) ఎంపిక చేసుకుని ఆధార్ ఓటీపీ ధ్రువీకరణ అనంతరం ప్రస్తుత చిరునామాను నమోదు చేయాలి. వాహనంపై నేర రికార్డులేమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ఎన్‌సీఆర్‌బీ నివేదికను పరిశీలించాలి. అనంతరం ఫీజు చెల్లించి, రసీదు పొందాలి. కొనుగోలుదారు, విక్రేత వరుసగా ఆధార్ ఓటీపీ ద్వారా ఈ-సైన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఇరువురి నుంచి తుది సమర్పణ పూర్తయ్యాక సదరు లావాదేవీ ఆటోమేటిక్‌గా ఆమోదం పొందుతుంది. అనంతరం ఆర్టీవో కార్యాలయం నుంచి కొత్త ఆర్సీ జారీ అవుతుంది. కొత్త యజమాని వివరాలు పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి.

వరిధాన్యం నిల్వలకు వడివడిగా అడుగులు

తేమను నియంత్రించి, శుభ్రపరిచి నిల్వ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

ప్రజా దీవెన, హైదరాబాద్ : వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలను ఏర్పాటుకు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో మంచి ధర వచ్చేవరకు రైతులు ఆ ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు అంశాలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సైలోల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్రదించి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేయాలని కోరారు. దాన్యాన్ని పెద్ద మొత్తంలో నిల్వ చేయగల భారీ ఉక్కు గిద్దంగులే సైలోలు. ప్రతిపాదిత సైలోల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేస్తారు. ధాన్యంలోని మట్టి, చెత్త వంటి మలినాలను యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు. ఆరబెట్టిన ధాన్యాన్ని యంత్రాలతో నేరుగా ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను తప్పించేందుకు ఏర్పాట్లను చేస్తారు. సైలోల నిర్మాణానికి రెండు నమూనాలను పరిశీలిస్తున్నారు. మొదటి విధానంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేస్తుంది. రెండో విధానంలో తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించే సుమారు 20 ప్రదేశాల్లో ప్రైవేటు సంస్థలను సైలోలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. ఈ విధానంలో ప్రైవేటు సంస్థలకు గిట్టుబాటు అయ్యేలా నిర్ణీత కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 4.5 లక్షల మందికి పింఛన్లు

దీపావళి కానుకగా కొత్తగా అందించనున్న సర్కారు

కొడంగల్‌లో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

లబ్ధిదారులకు ఈ నెల నుంచే పింఛన్ అందజేత

ప్రజా దీవెన, హైదరాబాద్ : చేయూత పథకం కింద కొత్తగా పింఛన్ లబ్ధిదారులుగా ఎంపికైన వారికి రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా వాటిని అందించనుంది. అర్హులైన మరో 4.5 లక్షల మందికి పింఛన్లు అందజేయనుంది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత కార్మికులు, గీత కార్మికులు తదితర వర్గాల్లోని అరు?హులైన వారికి కొత్తగా పింఛన్లు అందించనున్నారు. కొడంగల్‌లో కొంతమంది నూతన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతులమీదుగా పింఛన్ మంజూరు పత్రాలను అందజేస్తారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారందరికీ ఈ నెల నుంచే పింఛన్ మొత్తాన్ని అందజేయనున్నారు.

దీపావళి కాంతులతో సుఖసంతోషాలు

పండుగ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. మన సంతోషాలను ఇతరులతో పంచుకుంటూ కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచినప్పుడే పండుగకు నిజమైన సార్థకత చేకూరుతుందని గవర్నర్ అన్నారు. శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో నిర్వహించిన ముందస్తు దీపావళి వేడుకల్లో గవర్నర్, ఆయన సతీమణి జానకీ శుక్లా అక్కడి సిబ్బందితో కలిసి బాణసంచా కాల్చారు. ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కూడా వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

కంచే చేనుమేసిన చందాన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు

బహిరంగ దోపిడీ.. క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలూ సరిపోవు

కాంగ్రెస్ దోపిడీకి రాహులే కొత్త పదం చెప్పాలె

కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల టెండర్లలోనూ పాంగులేటి కంపెనీకే ప్రయోజనం

1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెంపు

చుక నీరివ్వకముందే ఐదు రెట్లకు పెరిగిన వ్యయం

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు



ప్రజా దీవెన, హైదరాబాద్: రాష్ట్రంలో కంచే.. చేను మేసిన చందంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం.. సొంతవారికి దోచిపెడుతున్నదని నిప్పులు చెరిగారు. కొడంగల్–నారాయణపేట–మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. 'ఓడినా పైచేయి నాదే' అన్నట్టుగా సర్కార్ వ్యవహారం ఉన్నదని విమర్శించారు. కొడంగల్–నారాయణపేట–మక్తల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం టెండర్లు పిలిస్తే, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా టెండర్లలో పాల్గొన్నదని ఆరోపించారు. మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలని, చివరికి ఒక కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం సాధించేలా వ్యవహారం నడిచిందని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

ఐదు రెట్లు పెరిగిన ప్రాజెక్టు వ్యయం

ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేరొన్నారు. అంటే దాదాపు ఐదు రెట్ల వ్యయం పెరిగిందని, ప్రజాధనాన్ని ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నా ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా చుక నీరు కూడా కాంగ్రెస్ సర్కార్ అందించలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఓవైపు తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బహిరంగ దోపిడీకి పదాలు సరిపోవు

టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించి ఇలాంటి దోపిడీకి సరిపోయే కొత్త పదాన్ని సూచించాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా తెలంగాణలో జరుగుతున్న ఈ దోపిడీని వివరించడానికి సరిపోవడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో తమకు అనుకూలమైన కంపెనీలకే ప్రయోజనం చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

మూడేండ్లైనా చేసింది చెప్పలేకపోతున్నారు

కొడంగల్‌లో ఊరూరా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ ఫలాలుంటయ్

నీ కష్టం ప్రజల కోసమా? కమీషన్లకా?

కొడంగల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు కౌంటర్

సిద్దిపేట, నవంబర్ 7: 'రేవంత్‌రెడ్డీ.. కండ్లు తెరిచి చూడు. నీ సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ఊరూరా బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి ఫలాలుంటాయ్' అని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు స్పష్టంచేశారు. మూడేండ్లలో ఒకరోజూ సెలవు తీసుకోకుండా కష్టపడుతున్నానంటున్న రేవంత్‌రెడ్డి.. నీ కష్టం ప్రజల కోసమా? లేక కమిషన్లు కొట్టడం కోసమా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం శేఖర్‌రావుపేట గ్రామంలో శనివారం వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. కొడంగల్ సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు వెళ్లి తమను తిడుతూ.. 'కొడంగల్‌కు కేసీఆర్ ఏంజేసిండు.. హరీశ్‌రావు ఏంజేసిండు' అని అడుగుతున్నారని పేర్కొన్నారు. 'రేవంత్‌రెడ్డీ.. కండ్లు తెరిచి చూడు! కేసీఆర్ అధికారంలోకి వచ్చాక కొడంగల్‌లో రెండు 50 పడకల దవాఖానలు కట్టించాం. కొత్తగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేశాం. ప్రతి తండాకు అద్భుతమైన బీటీ రోడ్లు వేశాం. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చాం. మిషన్ కాకతీయ కింద కొడంగల్ చెరువులన్నీ బాగుచేశాం. మారెటింగ్ శాఖ ద్వారా ప్రతి మండలానికీ గోదాములు కట్టించాం' అని వివరించారు. 'నువ్వు అంతలా కష్టపడితే కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంటు.. ఇప్పుడు నీహయాంలో 7 గంటలకు ఎందుకు పడిపోయింది? మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎందుకు కాలిపోతున్నయ్' అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతుబంధు వేస్తే.. రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కాలేజీని కొడంగల్‌కు ఎత్తుకెళ్లారని, 1,000 పడకల దవాఖాన, నర్సింగ్ కాలేజీ పనులను మధ్యలోనే ఆపేశారని ఆరోపించారు.

జిల్లాల మధ్య జల జగడాలు

తొమ్మిది సర్వేలు చేసినా డిండికి నీళ్లు ఎక్కడి నుంచి తీసుకోవాలో చెప్పలేదు

ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామన్న సీఎం..

జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారు: కల్వకుంట్ల కవిత

డిండి, నవంబరు 7: ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నిరర్థక ఆస్తి(నాన్ పర్‌ఫార్మింగ్ అసెట్)గా మిగిలిపోయిందని తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సర్వేలు చేసిన బీఆర్ఎస్.. డిండి ఎత్తిపోతలకు ఎక్కడి నుంచి నీళ్లు తీసుకోవాలో చెప్పలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామని చెప్పి.. జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టును శనివారం సందర్శించిన కవిత.. ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. డిండి ఎత్తిపోతలకు ఏదుల నుంచి నీరు తేవడం అంత సులువుకాదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎల్లూరు పంపుహౌస్ కోసం చేపట్టిన బ్లాస్టింగ్‌తో కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక పంపు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం 0.6 టీఎంసీల కోసం మరో సొర్సు కోసం పంపుహౌస్ తవ్వితే కల్వకుర్తి, పాలమూరు పంపుహౌస్‌లకు ప్రమాదం తప్పదని హెచ్చరించారు. ఇన్ని అడ్డంకుల మధ్య ఏదుల నుంచి డిండికి లింకు చేస్తామనడం, రెండు జిల్లాల ప్రజల మధ్య నీటి వివాదాలు సృష్టించడమేనని అన్నారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ నీటితో బస్వాపూర్ మీదుగా డిండి ఎత్తిపోతలకు నీళ్లు ఇవ్వడమే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. లేదంటే బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి శివన్నగూడెం, కిష్టరాయన్‌పల్లి మీదుగా డిండికి నీటిని తరలించవచ్చని ప్రతిపాదించారు. మూడో ప్రతిపాదనగా మల్లన్న సాగర్ నుంచి కొండపోచంపల్లికి అక్కడి నుంచి శామీర్‌పేట చెరువు, శివన్నగూడెంల నుంచి డిండి రిజర్వాయర్‌ను నింపవచ్చని సూచించారు. కృష్ణా జలాలను కాపాడుకునేందకు గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించలేదని ఆరోపించారు. కాగా, ఎల్‌నినో నేపథ్యంలో ప్రతి ఎకరాకు రూ.25వేలు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని కవిత పిలుపునిచ్చారు.

చంచల్‌గూడ జైలులో ఓపెన్ స్కూల్

టాస్ సహకారంతో ఏర్పాటు

ప్రారంభించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

హైదరాబాద్, నవంబరు 7: జైలు బయట ఉన్న ఖైదీల పిల్లలకు చదువుల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే వివరాలతో జైళ్ల శాఖ ద్వారా వినతిపత్రం ఇవ్వవచ్చని, అవసరమైన సహాయం చేస్తామని తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా తెలిపారు. ఖైదీలకు విద్యావకాశాలు కల్పించి వారిని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జైళ్లశాఖ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) సహకారంతో చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్‌ను జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా, టాస్ డైరెక్టర్ కె.లింగయ్యతో కలిసి ఆమె శనివారం ప్రారంభించారు. విద్య కేవలం జ్ఞానాన్ని మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఇస్తుందని అన్నారు. విద్య అజ్ఞానమనే చీకటిని తొలగించి జీవితంలో ఆశాజ్యోతిని వెలిగిస్తుందని తెలిపారు. ప్రోత్సాహంగా ప్రతి ఖైదీకి కోర్సు ఫీజులో రూ.1,250 రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు. జైళ్లలో లైబ్రరీల ఏర్పాటుకు స్పాన్సర్‌షిప్, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా మాట్లాడుతూ... ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ విద్యలో చేరేందుకు 85 మంది ఖైదీలు ముందుకు వచ్చారని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమం ద్వారా 2025లో 23,220 మంది ఖైదీలకు అక్షరజ్ఞానం కల్పించినట్లు తెలిపారు. ఇటీవల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(నియోస్) నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 78 మంది ఖైదీలు ఉత్తీర్ణులయ్యారని వివరించారు.

శ్రీశైలం, సాగర్ కింద నిర్మాణాల వివరాలివ్వండి

తెలుగు రాష్ట్రాలకు మరోమారు కృష్ణా బోర్డు లేఖ

హైదరాబాద్, నవంబరు 7: శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల కింద ఉన్న నిర్మాణాల సమగ్ర వివరాలు ఇవ్వాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) తెలుగు రాష్ట్రాలను మరోమారు కోరింది. ఈ మేరకు ఈ నెల 6న లేఖ రాసింది. ఈ ప్రాజెక్టుల వివరాల కోసం మూడు నెలల కాలంలో ఇది నాలుగో లేఖ. 2021 జూలై 15న కేంద్ర జలశక్తి శాఖ ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా... అందులో శ్రీశైలం కింద 11, సాగర్ కింద 2 నిర్మాణాలను అనుమతి లేని వాటి జాబితాలో పెట్టారని, ఆ గెజిట్‌ను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో అమలు కాకుండా అలాగే ఉందని తెలిపింది. వాటికి ఇచ్చిన వాస్తవ అనుమతులేంటి?, ఏ మేరకు నీటి తరలించడానికి వీలుంది? వంటి వివరాలన్నీ తెలపాలని కోరింది. రెండు రాష్ట్రాలు సమర్పించే సమాచారం భవిష్యత్తులో నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల పరిధి, అదనపు నీటి వినియోగంపై జరిగే పరిశీలనలో కీలకంగా మారనుందని గుర్తుచేసింది.

మరో ఎమ్మెల్యేనీ బెదిరించాలని చూశారు

ఏఐ వీడియోలతో బ్లాక్‌మెయిలింగ్ కేసుపై జైలు బహిష్కృత ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్

హైదరాబాద్, నవంబరు 7: డీప్‌ఫేక్, ఏఐ వీడియోలతో తననే కాక మరో ఎమ్మెల్యేని కూడా బెదిరించేందుకు ఓ ముఠా ప్రయత్నించిందని మజ్లిస్ బహిష్కృత ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ అన్నారు. ఈ విషయంలో పోలీసులు తనకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ బేగ్ ఓ బాలికతో శృంగారం చేస్తున్నట్టుగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో ఎంఐఎం పార్టీ ఆగస్టు 27న ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని కూడా ఆదేశించింది. వీడియోలు బయటపడిన సమయంలో సౌదీ అరేబియాలో ఉన్న బేగ్‌ను హుటాహుటిన హైదరాబాద్‌కు రప్పించిన పార్టీ శ్రేణులు.. రాజీనామా చేయించేందుకు మండలి కార్యాలయానికి కూడా తీసుకెళ్లారు. అయితే, బేగ్ వ్యూహాత్మకంగా అక్కడి నుంచి తప్పించుకున్నారని ప్రచారం జరిగింది. నాటి నుంచి బేగ్ అజ్ఞాతంలో ఉన్నారు. అయితే ఓ మతపెద్ద ద్వారా లాబీయింగ్ చేయించడంతో మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ రాజీనామా విషయంలో శాంతించారని సమాచారం. మరోపక్క, డీప్‌ఫేక్, ఏఐ వీడియోలతో తనను బ్లాక్ మెయిల్ చేస్తూ రూ.5 కోట్లు డిమాండ్ చేశారని బేగ్ నార్సింగ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఈ కేసులో ఆరుగురిని అరెస్టు చేశారు. దీంతో అజ్ఞాతం వీడిన ఎమ్మెల్సీ బేగ్... ఇబ్రహీంబాగ్‌లోని తన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించి, తనకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు

కార్పొరేషన్ చైర్మన్లతో పాటు డైరెక్టర్ పదవులను భర్తీ చేస్తాం: మహేశ్‌గౌడ్

ప్రజా దీవెన, హైదరాబాద్: రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కార్పొరేషన్లు, ఇతర వాటికి చైర్మన్లతో పాటు డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. శనివారం ఎమ్మెల్యే క్వార్టర్లలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర పార్టీ వ్యవహారాలు, ప్రస్తుత పరిస్థితులు, పరిణామాలపై అధిష్ఠానానికి నివేదికను సమర్పించానని తెలిపారు. పార్టీ కార్యక్రమాల గురించి సమయానుకూలంగా నివేదికలను పంపాల్సి ఉంటుందన్నారు. గతంలో ఉన్నట్లు ఇప్పుడు హైకమాండ్ లేదని, నేతల పనితీరుపై ఏఐసీసీలో పెద్ద వ్యవస్థ పనిచేస్తోందని చెప్పారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీపై పార్టీలో ఇంకా చర్చ జరగలేదని వెల్లడించారు. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు కలిసి సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.

గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా హైదరాబాద్

'అర్థ ఫిన్‌టెక్' కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల



ప్రజా దీవెన, హైదరాబాద్: ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధి(ఆర్‌డీ)కి ప్రోత్సాహం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం గల మానవ వనరులను తీర్చిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న అర్థ ఫిన్‌టెక్ హైదరాబాద్ కార్యాలయాన్ని శనివారం హైటెక్ సిటీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ రంగంలో హైదరాబాద్ సాధించిన అంతర్జాతీయ గుర్తింపును ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకూ విస్తరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్–2047 విజన్‌లో భాగంగా పెట్టుబడులకు, ఆవిష్కరణలకు, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు దేశంలోనే అత్యుత్తమ గమ్య స్థానంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

కొడంగల్‌లో పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక: శ్రీధర్‌బాబు

ప్రజా దీవెన, హైదరాబాద్: రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రైతులకు ఏ దశలోనూ అన్యాయం జరగకుండా సీఎం నేతృత్వంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ టెక్నాలజీ వినియోగంతో సాగును మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కొడంగల్‌లో పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యారంగంలో కీలక సంస్కరణలు: భట్టి



ప్రజా దీవెన, హైదరాబాద్: విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతోన్న సంస్కరణలు... రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు దోహదపడతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 15న నగరంలో జరగనున్న తెలంగాణ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్(ఏసటీఎఫ్) రాష్ట్ర విద్యా మహాసభ పోస్టర్‌ను డిప్యూటీ సీఎం శనివారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.

ప్రతీ కమతానికి భూధార్ ఇస్తాం


శాటిలైట్ సర్వేతో భూముల క్రమబద్ధీకరణ

రూ.40వేల కోట్లతో 8లక్షల ఇళ్లు నిర్మించాం: పొంగులేటి

ప్రజా దీవెన, హైదరాబాద్: "భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా శాటిలైట్ సర్వే నిర్వహించి.. భూములను క్రమబద్ధీకరిస్తాం. పట్టాదార్ పాస్ బుక్‌లో నక్ష మ్యాప్‌ను జతచేసి ప్రతీ కమతానికి భూధార్ నంబర్ ఇస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు రూ.40 వేల కోట్లతో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చాం" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ణసరెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో రూ. కోటితో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనం, హైమాస్ట్ లైట్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అలాగే మండల తహసీల్దార్ కార్యాలయం, ధ్వాక్రా భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ దొరల పాలనలో రూ.8.23లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ అప్పులకు ప్రతీనెల రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూ భారతి చట్టం తీసుకువచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతీ జిల్లాలో మొదటి విడతలో 70 గ్రామాలను సర్వే చేయించామని తెలిపారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో 10,486 గ్రామాల్లో సర్వే చేయిస్తామని తెలిపారు.

తనలోతాను తడబడ్డాను

సంజయ్‌గాంధీ ఒత్తిడితోనే ఆ నిర్ణయం
రాజకీయాల్లోకి రావటంపై నాతో నేనే యుద్ధం చేశా.. భగవద్గీతే దారిచూపింది
ఫలితాన్ని ఆశించకుండా పనిచేయాలన్న గీతాబోధతో ముందడుగు వేశా
ద హిందూ, ద గార్డియన్ వార్తా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో సోనియాగాంధీ



న్యూఢిల్లీ: తాను రాజకీయాల్లోకి రావాలా.. వద్దా? అన్న సందిగ్ధంలో ఉన్నప్పుడు.. భగవద్గీతే తనకు దారి చూపిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలిపారు. రాజకీయాల్లోకి రావటంపై తనలోతాను పెద్ద యుద్ధమే చేశానని చెప్పారు. తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' గ్రంథం ఈ నెల 10వ తేదీన విడుదల కానున్న నేపథ్యంలో ఆమె ద గార్డియన్, ద హిందూ వార్తా సంస్థలకు శనివారం ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. తాను ఇందిరాగాంధీ కుటుంబంలో భాగమవటం, ఇందిర, రాజీవ్‌గాంధీల హత్యలు, దేశంలో అత్యవసర పరిస్థితితోపాటు గత 12ఏళ్ల ఎన్డీయే పాలనపై ఆమె తన జ్ఞాపకాలు, అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. ద హిందూ గ్రూప్ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్టు ఎన్ రామ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను రాజకీయాల్లోకి వచ్చిన పరిస్థితులను వివరించారు. 'నాకు రాజకీయాలంటే మొదటి నుంచీ ఇష్టంలేదు. ఇందిరాగాంధీ హత్య తర్వాత పార్టీ నేతలంతా తనను ప్రధాని పదవి చేపట్టాలని కోరుతున్నట్లు రాజీవ్ నాతో చెప్పారు. అప్పుడు నాకు చాలా భయమేసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ పదవి చేపట్టవద్దని వాదించాను. కానీ, ఆయన వినలేదు. నేను రాజకీయాల్లోకి వెళ్లకపోయినా తనను బతకనివ్వరని చెప్పారు. ఆ తర్వాత రాజీవ్ హత్యతో నేను తీవ్ర దుఃఖంలో మునిగిపోయాను. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఏర్పడి పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ పోయింది. అప్పుడు పార్టీ నేతలు, కార్యకర్తలు చాలామంది నన్ను రాజకీయాల్లోకి రావాలని ఒత్తిడి తేవటం మొదలుపెట్టారు. దీంతో నేను తీవ్ర అంతర్మథనలో మునిగిపోయాను. రాజకీయాల్లోకి రావాలా వద్దా? అనే అంశంపై నాలో నేను పెద్ద యుద్ధమే చేశాను. నానమ్మ, నాన్న హత్యలతో భయంతో ఉన్న నా పిల్లలు రాహుల్, ప్రియాంకలు నన్ను రాజకీయాల్లోకి వెళ్లవద్దని గట్టిగా వాదించారు. ఆ సమయంలో నేను భగవద్గీతను ఆశ్రయించాను. ఫలితాలను ఆశించకుండా.. నీ కర్మను నీవు ఆచరించు అన్న గీతా బోధనతో నా సందేహాలు, ప్రశ్నలకు సమాధానం దొరికింది. దాంతో నేను బాధ్యతల వైపు ముందడుగు వేశాను. 1997-98 మధ్య ప్రొఫెసర్ వాచస్పతి ఉపాధ్యాయ నాకు గీతాసారాన్ని బోధించారు' అని సోనియాగాంధీ వివరించారు.

ఎమర్జెన్సీ విధించటం పొరపాటే..

ఇందిరాగాంధీ 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించటం పొరపాటేనని ద గార్డియన్ వార్తా సంస్థ ఇంటర్వ్యూల్లో సోనియాగాంధీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇందిర కూడా విచారం వ్యక్తంచేశారని గుర్తుచేశారు. 'ఎమర్జెన్సీ విధించటంపై మా కుటుంబంలో కూడా విబేధాలు వచ్చాయి. నాడు దేశంలో పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయి. ప్రతిపక్షాల నేతృత్వంలో నిరసనకారులు ప్రభుత్వ కార్యాలయాలను, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ఆ పరిస్థితుల్లో ఒకరోజు మా కుటుంబ సభ్యులందరం రాత్రి భోజనం చేస్తున్న సమయంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఎమర్జెన్సీ విధించటం సరికాదని రాజీవ్ అప్పుడు బలంగా వాదించారు. కానీ, ఆయన తమ్ముడు సంజయ్‌గాంధీ ఎమర్జెన్సీ విధించాల్సిందేనని పట్టుబట్టారు. ప్రతిపక్షాలు తన తల్లి ప్రతిష్ఠను నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరికొందరు పార్టీ సీనియర్లు కూడా తర్వాత ఆయనకు జతకలిశారు. దీంతో రాజీవ్ మాటను వినకుండా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. నేను చెప్తున్నది కొందరికి హాస్యాస్పదంగా ఉండవచ్చు కానీ.. ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యవాది. ఎమర్జెన్సీ సమయంలో ఆమె కూడా సంతోషంగా లేరు. ఆ నిర్ణయం ఆమెకు తీవ్ర వేదన కలిగించి ఉంటుంది. ఎమర్జెన్సీ విధించిన తర్వాత దాని ప్రభావం నాకు అర్థమైంది. అది పొరపాటు నిర్ణయమే. అయితే, ఎమర్జెన్సీ సమయంలో పౌరుల ప్రజాస్వామ్య హక్కుల రద్దు రాజ్యాంగం ప్రకారమే జరిగింది. సంజయ్‌గాంధీని కట్టడి చేసి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేది' అని సోనియా అన్నారు.

ఆ రోజు భయంతో కంపించిపోయా..

ఇందిరాగాంధీ హత్యరోజు ఏం జరిగిందన్న విషయాన్ని కూడా సోనియా వివరించారు. 'ఆరోజు మా ఇంటిపక్కనే ఉన్న ఆఫీసుకు ఇందిర బయలుదేరగానే నేను స్నానం చేయటానికి నా గదికి వెళ్లా. ఆ సమయంలో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. మొదట టపాకాయల శబ్దాలు అనుకున్నా. కానీ, అప్పుడే ఆయా ఓంగ్మ ఒగరుస్తూ పరుగెత్తుకొచ్చింది. ఆమె తీవ్రమైన భయంతో వణికిపోతోంది. మాట కూడా బయటకు రావటం లేదు. దీంతో ఏదో ఉపద్రవం జరిగిందని అర్థమై బయటకు పరుగెత్తుకొచ్చా. అలాగే అక్బర్ రోడ్డులో పరుగెత్తా. అదే దారిలో తెల్లని అంబాసిడర్ కారు నెమ్మదిగా వెళ్లటం గమనించాను. భయంతో కంపించిపోయా. గుండె గొంతులోకొచ్చింది. ఒంట్లో వణుకుతో కిందపడబోయి తమాయించుకున్నా. వెంటనే తేరుకొని కారుదగ్గరికి పరుగెత్తి, దానిని ఆపి లోపలికి ఎక్కాను. కారులో ఎక్కడ చూసినా రక్తమే.. ఇందిర వస్త్రాలపై, ముఖంపై మొత్తం రక్తమే. ఆమె కళ్లు షాక్‌తో అలాగే తెరుచుకొనే ఉన్నాయి. మమ్మీ.. మమ్మీ అని పిలిచా.. ఎలాంటి స్పందనా లేదు. ఆ సమయంలో ఇందిర కారు ముందు ఆమె అనుచరులు గుమికూడటంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి వేగంగా ఆస్పత్రికి వెళ్లటం సాధ్యంకాలేదు. ఆస్పత్రికి వెళ్లాక కూడా గేటువద్దనే కారును ఆపారు. లోపలికి వెళ్లాక కూడా వెంటనే వైద్యం మొదలుపెట్టలేదు. ఆ సమయంలో నిలువెల్లా వణుకుతున్నాను. పిల్లలు స్కూల్లో ఉన్నారు. రాజీవ్ పశ్చిమబెంగాల్‌లో ఉన్నారు. వారికి కూడా ఏమైనా ప్రమాదం జరుగుతుందేమోనని మరింత భయపడ్డాను. పిల్లలను వెంటనే ఇంటికి తీసుకువచ్చాం. రాజీవ్ ఢిల్లీకి వచ్చి నేరుగా ఆస్పత్రికి వెళ్లారు. నాతో మాట్లాడటానికి ప్రయత్నించారు కానీ.. నాకేమీ వినాలనిపించలేదు. కొద్దిసేపటికి తనను ప్రధాని పదవి చేపట్టాలని సీనియర్లు కోరుతున్నట్లు చెప్పారు. ఆ మాటలు నా గుండెల్లో కత్తితో పొడుస్తున్నట్లు అనిపించాయి' అని నాటి భయానక ఘటనను సోనియా గుర్తుచేసుకున్నారు.

బీజేపీ పాలనలో దేశం విధ్వంసం

గత 12 ఏళ్లుగా బీజేపీ పాలనలో దేశంలోని అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని సోనియావిమర్శించారు. ఈ విషయం సామాన్య ప్రజలకు కూడా ఇప్పుడు అర్థమవుతోందన్నారు. "ఈ దేశ ప్రజలు మళ్లీ సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారన్న నమ్మకం ఉంది" అని వ్యాఖ్యానించారు. "దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రభుత్వం తర్వాత వచ్చే ప్రభుత్వాలకు వీటిని బాగుచేయటం అంత తేలిక కాదు" అన్నారు. "కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా రోజురోజుకూ బలపడుతోంది. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఎదుర్కొనే శక్తి ఒక్క కాంగ్రెస్‌కే ఉంది. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా మా కార్యకర్తలు ధైర్యంగా పోరాడుతున్నారు" అని చెప్పారు. తన ఆత్మకథ పుస్తకాన్ని భారత్‌లో విడుదల చేసే విషయంలో పెంగ్విన్ ఇండియా సంస్థ వ్యవహరించిన తీరు తనకు బాధ కలిగించిందని సోనియా తెలిపారు. ప్రభుత్వాన్ని విమర్శించే విషయంలో ఆ సంస్థ వెనుకడుగు వేసి తన పుస్తకంలో మార్పులు చేసేందుకు ప్రయత్నించిందని వెల్లడించారు. ఈ పుస్తకాన్ని భారత్‌లో హార్పర్ కొలిన్స్ సంస్థ ఈ నెల 10న విడుదల చేయనుంది.

మన వైమానికదళం మస్తు రికార్డు

13,629 అడుగుల ఎత్తులో ఐఎల్-76ఎండీ ల్యాండింగ్
చైనా సరిహద్దుకు సమీపంలో రవాణా విమానం విన్యాసం

న్యోమా ఎయిర్ బేస్‌లో భారత వైమానిక దళం రికార్డు



ఢిల్లీ: భారత వైమానికదళం విమానయాన చరిత్రలో వైమానిక దళం ఆరుదైన రికార్డు సృష్టించింది. వాయుసేనగకు చెందిన రష్యన్ తయారీ రవాణా విమానం ఐఎల్ 76 ఎండీ సముద్ర మట్టానికి 13,629 అడుగుల ఎత్తులో ల్యాండింగ్ విన్యాసం నిర్వహించింది. చైనా సరిహద్దుకు సమీపంలోని లడఖ్ న్యోమా వైమానిక స్థావరంలో చారిత్రాత్మక ల్యాండింగ్ను విజయవంతంగా పూర్తి చేసింది. చైనా సరిహద్దుల ససమీపంలో ఉన్న ఈ ఎయిర్‌బస్లో విమానం దిగడం భారత వైమానిక దళ సామర్థ్యానికి, లడఖ్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలక ముందడుగుగా ఈ తరహా విమానానికి ప్రపంచంలోనే ఇదేగా లడఖ్ వాయుసేన రికార్డు అత్యంత ఎత్తులో జరిగిన ల్యాండింగ్గా భారత వైమానిక దళం ప్రకటించింది. లడఖ్ లోని తూర్పు ప్రాంతంలో ఉన్న న్యోమా వైమానిక స్థావరం వాస్తవాధీన రేఖ (ఎస్ఈసీ)కు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఐఎల్-76 ఎండీ విమానాన్ని భారత వైమానిక దళంలో 'గజరాజ్' అని పిలుస్తారు. సుమారు 45 టన్నుల వరకు సరుకును రవాణాచేయగల సామర్థ్యం ఈ విమానానికి ఉంది. సైనిక సిబ్బంది. అవసరమైన సామగ్ర, జారీ పరికరాలను రవాణా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఇక వ్యోమా విషయానికొస్తే, చైనా" సరిహద్దు ప్రాంతంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా వ్యామా ఎయిర్ జేసిను ఆధునింరించారు. సుమారు 2.7 నుంచి 3 కిలోమీటర్ల పొడవైన రన్ వేలో అభివృద్ధి చేసిన ఈ స్థావరం గత ఏడాది నవంబర్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ స్థావరం ద్వారా తూర్పు లడల్లో అత్యవసర సమయాల్లో సైనికసిబ్బంది. అవసరమైన సరఫరాలను వేగంగా తరలించేంచు కు వీలుంటుంది.

దమ్ముంటే నాపైకి బుల్డోజర్లు నడపండి

బీజేపీకి మమతా బెనర్జీ సవాల్
మేనల్లుడి ఇంటిపై దాడిని ఖండించిన దీదీ.. అభిషేక్ బెనర్జీకి పరామర్శ

కోల్‌కతా: భారతీయ జనతాపార్టీపై టీఎంసీ అధినేత్రి, బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేయాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. తమకు ఎదురు తిరిగిన వారిపై బుల్డోజర్లు పంపపం బీజేపీకి అలవాటేనని చుయ్యబట్టారు. వారి వద్ద ఎన్ని బుల్డోజర్లు ఎన్ని ఉంటే అన్నీ తనపైకి పంపాలని సవాల్ చేశారు. మీ దగ్గర ఎన్ని బుల్డోజర్లు ఉన్నాయి? రండి, నేను మీ ముందే నిల్చొని ఉన్నాను. నాపై బుల పేర్లను సడపండి. మీరెంత ధైర్యవంతులో చూడాలని అనుకుంటున్నాను అంటూ. కాషాయపార్టీపై నిప్పులు చెరిగారు. శనివారం అభిషేక్ను ఆయన నివాసంలో పరామర్శించిన అనంతరం మమత ఈ వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ నేతలపై దాడులు చేయడమే కాకుండా, కాళీఘాట్ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జరుగుతోన్న కాళీ పూజలకు అంతరాయం కలిగిస్తోందని బీజేపీపై మమత ధ్వజమెత్తారు. పలు ప్రాంతాల్లోన పూజలు నిర్వహించడానికి అనుమతులు రద్దు చేశారని, కొన్ని చోట్ల ప్రధాన రహదారులపై పూజ చేసుకునేందుకు అనుమరులు ఇచ్చారని అన్నారు. ఈ మార్పులు ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

అన్ని 420 నిర్ణయాలే

ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ: పెట్రోల్‌లో 20 పరిమితికి మించి ఇథనాల్‌ను కలుపుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. కేంద్రం చెబుతున్న ఈ-20 విధానం(పెట్రోల్‌లో 20% ఇథనాల్ మిశ్రమం) ఈ-420గా(మోసం) మారిందని ఎక్స్ వేదికపై చేసిన పోస్టులో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కర్ణాటక ప్రభుత్వం పెట్రోల్ బంకుల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించగా, నిర్దేశిత పరిమితికి మించి ఇథనాల్ ఉన్నట్లుగా వెల్లడైందని రాహుల్ గాంధీ తెలిపారు. 14 నమూనాలను పరీక్షించగా.. 11 నమూనాల్లో ఇథనాల్ శాతం 20 దాటినట్లు వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీఎల్)కు చెందిన నమూనాల్లో 31.2శాతం, హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) నమూనాల్లో 30.5శాతం ఇథనాల్ ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌తో పాటు ప్రైవేటు సంస్థలైన నయారా, షెల్ విక్రయ కేంద్రాల నుంచి సేకరించిన నమూనాల్లోనూ 20 శాతానికి పైనే ఇథనాల్ ఉన్నట్లు ఆరోపించారు.

కారులో సీట్ల కింద 60 కిలోల గంజాయి!

ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా ముంబైకి..
ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు.. 60 లక్షల సరుకు స్వాధీనం

హైదరాబాద్ : కారులో ఒడిసా నుంచి ముంబైకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లు పోలీసులకు పట్టుబడ్డారు. కారులో వెనక సీట్ల కింద చిన్న ప్యాకెట్లలో అమర్చిన రూ.30 లక్షల విలువైన 60 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌వోటీ, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని శనివారం ఎల్‌బీ నగర్ డీసీపీ అనూరాధ మీడియాకు వివరించారు. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టకు చెందిన మహమ్మద్ అమీర్, మహమ్మద్ ఇమ్రానుద్దీన్ డబ్బు సంపాదనే లక్ష్యంగా గంజాయి స్మగ్లర్ల అవతారమెత్తారు. ముంబయి స్మగ్లర్లతో పరిచయాలు పెంచుకుని సరఫరాకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒడిశాలో పూర్ణచంద్ర మహాపాత్ర అలియాస్ శివ వద్ద కిలో రూ.7 వేలకు కొప్పున 60 కిలోలు కొని హైదరాబాద్ మీదుగా ముంబైకి సరఫరా చేస్తున్నారు. అక్కడ రూ.15 వేలకు విక్రయిస్తున్నారు. పోలీసులు ఘట్‌కేసర్ సమీపంలో వరంగల్‌హైవేపై కాపు కాసి స్మగ్లర్ల కారును అడ్డగించి పట్టుకున్నారు. ఇప్పటికే అమీర్‌పై 5, ఇమ్రానుద్దీన్‌పై 4 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ గ్రంథ రచయిత్రి.. త్రిష విజయ్

కోయంబత్తూరు పెరియార్ లైబ్రరీలో తమిళ చరిత్ర పుస్తక రచయిత్రిగా నటి త్రిష పేరు
లైబ్రరీ కోసం పుస్తకాల కొనుగోలులో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు

చెన్నై: నకిలీ రచయితలు..దొంగ ప్రచురణకర్తలు..కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో తయారైన పుస్తకాలు! తమిళనాడులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'పెరియార్ జ్ఞాన గ్రంథాలయం'లో చోటుచేసుకున్న మెగా కుంభకోణం తీరు ఇదీ. లైబ్రరీకి అందిన గ్రంథాలు, వాటి ప్రచురణ సంస్థల పట్ల రచయిత పెరుమాళ్ మురుగన్ సందేహాలు వ్యక్తం చేయడంతో ఈ కుంభకోణం బయటకు వచ్చింది. పెరుమాళ్ మురుగన్ ఈ గ్రంథాలయ పుస్తక ఎంపిక కమిటీలో సభ్యుడు. ఆయన ఇటీవల 'చిందై' అనే వెబ్‌సైట్‌కు రాసిన వ్యాసంలో..అగల్ విలక్కు అనే సంస్థ నుంచి పెరియార్ లైబ్రరీ కోసం అధిక పుస్తకాలు సేకరించారని, ఆ పబ్లిషర్ కోసం ప్రయత్నించగా, అది నకిలీ సంస్థ అని తేలిందని సంచలన ఆరోపణలు చేశారు. అనేక పుస్తకాలను ఏఐ కంటెంట్‌తో రూపొందించారని, వాటిపై ఊహాజనితమైన, కల్పిత పేర్లను రచయితలుగా ముద్రించారని చెప్పారు. అందులో, తమిళభాష చరిత్రకు సంబంధించిన ఓ పుస్తక రచయిత్రిగా త్రిషవిజయ్ అనే పేరు కూడా ఉంది. అంతే కాకుండా విజయా బాలు, జ్యోతి శరవణన్, మనీషా దినేశ్ ఇలా చిత్రవిచిత్రమైన పేర్లను రచయితలుగా పెట్టి పుస్తకాలను ముద్రించారు. రూ.200-రూ.300 రేటు ఉండే పుస్తకాలకు ఏకంగా రూ.1200-1500 పెట్టారని, అదే రేటుకు లైబ్రరీ కోసం కొనుగోలు చేయడం అనుమానాలకు తావిస్తోందని మురుగన్ అన్నారు. నిజానికి ఈ లైబ్రరీ నిర్మాణం గత డీఎంకే ప్రభుత్వంలోనే పూర్తైంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన విజయ్ ఇటీవలే ప్రారంభించారు. దీంతో, లైబ్రరీ వివాదం విషయంలో ఆ రెండు పార్టీలూ పరస్పరం బురద జల్లుకుంటున్నాయి. వివాదం రేగిన కొద్ది గంటల్లోపే సీఎం విజయ్ స్పందించారు. "పెరియార్ పేరును ఉపయోగించుకుని అవినీతి అక్రమాలకు పాల్పడటం డీఎంకేకు కొత్త కాదు. పెరియార్ లైబ్రరీ పుస్తకాల కొనుగోలులో జరిగిన మెగా కుంభకోణంతో ఇక ఆ పార్టీ ప్రజల ముందు శాశ్వతంగా తలదించుకోవాల్సిందే" అన్నారు. ఆ గ్రంథాలయానికి 60వేలకు పైగా పుస్తకాలను కొనుగోలు చేసింది డీఎంకే ప్రభుత్వమేనన్నారు. తన ప్రభుత్వం వచ్చాక ఒక్క పుస్తకమూ సేకరించలేదన్నారు. మరోవైపు, నకిలీ ప్రచురణ సంస్థల పుస్తకాలపై జూన్ నెల ముద్రలు ఉండటాన్ని బట్టి వాటిని ప్రస్తుత ప్రభుత్వమే కొన్నట్లు ఉందని డీఎంకే మండిపడింది. పుస్తక రచయిత పేర్లు త్రిష, విజయ్ అంటూ ఉండటాన్ని ఎత్తి చూపింది.

జర్నలిస్టులు, వార్తా సంస్థలు డీపీడీపీ చట్టం పరిధిలోకి రారు

చట్టంలో స్పష్టమైన నిర్వచనం ఉందన్న ప్రభుత్వ వర్గాలు

న్యూఢిల్లీ: జర్నలిస్టులు, వార్తా సంస్థలు డిజిటల్ వ్యక్తిగత డేటా చట్టం(డీపీడీపీ) పరిధిలోకి రారని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. వీరు చట్టంలోని 'డేటా ఫిడూషియరీ' (వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించే) నిర్వచనం పరిధిలోకి రారని తెలిపాయి. ఈ చట్టం వల్ల పత్రికా స్వేచ్ఛ, పరిశోధనాత్మక జర్నలిజానికి ఆటంకాలు కలుగుతాయన్న ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వ వర్గాలు ఈ వివరణ ఇచ్చాయి. వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వినియోగించే బ్యాంకులు, బీమా సంస్థలు, టెలికం ఆపరేటర్లు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు తదితర సంస్థలు చట్టం పరిధిలోకి వస్తాయని స్పష్టం చేశాయి. జర్నలిస్టుల కార్యకలాపాలకు స్పష్టమైన రక్షణ కల్పించేలా చట్ట సవరణ అవసరమా అన్న దానిపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి.

భారత్‌లో చిచ్చుకు విదేశీ నిధులు!

జర్మనీ-కెనడా-బ్రిటన్ మీదుగా 15 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ: దేశంలో చిచ్చు పెట్టేందుకు, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు విదేశీ నిధులు వచ్చాయా? అంటే.. ఔననే అంటున్నారు ఈడీ అధికారులు. సుమారు 15లక్షల డాలర్ల(రూ.14కోట్లు) మేరకు భారత్‌కు చేరుకున్నట్టు చెబుతున్నారు. ఈ నిధులు జర్మనీ, కెనడా వయా బ్రిటన్‌ల మీదుగా భారత్‌కు వచ్చినట్టు గుర్తించారు. భారత అంతర్గత వ్యవహారాలను ప్రభావితం చేసేలా.. మిలియన్ డాలర్ల నగదును స్వీకరించిన బ్రిటన్‌కు చెందిన ఓ సంస్థపై అధికారులు దృష్టి సారించారు. ఈ అనుమానాస్పద నగదు బదిలీ వ్యవహారంపై నిశితంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ నిధులను ఏ ఉద్దేశంతో బదిలీ చేశారు? ఎలా వచ్చింది? వాటి మూలం ఎక్కడుంది? అనే అంశాలను పరిశీలిస్తున్నారు. అలాగే, ఈ నగదును బదిలీ చేసిన వ్యక్తులు, భారత్‌లో అందుకున్న సంస్థలు, వ్యక్తులపైనా దృష్టి సారించారు. నగదును పంపించిన అసలు సంస్థ జర్మనీ కేంద్రంగా పనిచేసే డాక్టర్ మథియాస్ కర్ల్ వోఘ్ ట్రస్ట్ అని అధికార వర్గాలు తెలిపాయి. ఈడీ పరిశోధనలో ట్రస్టు నుంచి నిధులు లుథియానాకు చెందిన ఎక్స్‌బేస్ డిజిటల్(యూఏబీ)కి చేరినట్టు వెల్లడైంది.

ఈడీ 'సూపర్ పోలీస్' కాదు : కర్ణాటక హైకోర్టు

బెంగళూరు : కాంగ్రెస్ ఎమ్మెల్యే నంజేగౌడ, ఆయన అనుచరులపై ఈడీ నమోదు చేసిన ఈసీఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) కేసును హైకోర్టు కొట్టివేసింది. తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని దర్యాప్తు చేసేందుకు ఈడీ ఏమీ 'సూపర్ కాప్' కాదని వ్యాఖ్యానించింది. కోలారు, చిక్కబళ్లాపుర జిల్లాల పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు, భూ ఆక్రమణలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. 2023 నవంబరు 30న మాలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే నంజేగౌడ నివాసంపైనా దాడులు నిర్వహించింది. దీంతో నంజేగౌడ తదితరులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా పీఎంఎల్ఏ విషయంలో ఈడీకి ఉన్న అధికారాలపై హైకోర్టు స్పష్టత ఇచ్చింది. ఒక నేరానికి సంబంధించి ప్రాథమిక దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసిన తరువాత మాత్రమే ఈడీ పాత్ర మొదలవుతుందని పేర్కొంది. ఈ కేసు విషయంలో అలాంటిది లేకపోయినా కేవలం మనీ లాండరింగ్ జరిగిందన్న అనుమానం, ఆరోపణల ఆధారంగా ఈడీ సుమోటోగా దర్యాప్తు చేయడం సరికాదని స్పష్టం చేసింది.

తగ్గిన క్యాన్సర్ ఔషధ ధరలు.. రేపటి నుంచి అమల్లోకి

న్యూఢిల్లీ: వివిధ బ్రాండ్లకు చెందిన 137 క్యాన్సర్ ఔషధాల ధరలు ఈ నెల 9 నుంచి గణనీయంగా తగ్గనున్నాయి. దీనివల్ల వినియోగదారులకు ఏటా రూ.3,502 కోట్ల మేర ఆదా కానుంది. నిపుణుల కమిటీ సిఫారసు మేరకు 137 క్యాన్సర్ మందుల ట్రేడ్ మార్జిన్‌పై పరిమితి విధిస్తూ ఎన్‌పీపీఏ ఇటీవల ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. దీంతో ఫార్మా కంపెనీలు తగ్గించిన ధరలపై ఔషధాలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఇప్పటి వరకు 76 ఫార్మా సంస్థలు 121 ఔషధాలకు సంబంధించి (1,125 ఫార్ములేషన్స్) సవరించిన గరిష్ట విక్రయ ధర (ఎంఆర్‌పీ)లతో జాబితాను అందజేశాయి. 600 బ్రాండ్ల మందుల ధర 50 శాతానికి పైగా తగ్గింది. కొన్ని ఔషధాలపై గతంతో పోల్చితే 96.45 శాతం వరకు ధర తగ్గడం గమనార్హం. ఇంకా మన దేశంలో విడుదల కాని 10-15 ఔషధాలను సైతం ట్రేడ్ మార్జిన్ రేషనలైజేషన్ (టీఎంఆర్) పరిధిలోకి చేర్చారు. బ్రెస్ట్ క్యాన్సర్ చికిత్సలో వినియోగించే బాల్‌బోప్రో (ఆర్‌పీజీ లైఫ్) క్యాప్సుల్ ధర రూ.40,421 నుంచి రూ.2,720కు తగ్గింది. పొస్ట్రేట్ క్యాన్సర్‌లో వినియోగించే అబిరోన్ (అవిన్‌కేర్ ఫార్మా) ట్యాబ్లెట్ ధర సైతం రూ.41,250 నుంచి రూ.3,218కు దిగొచ్చింది.

ప్రజా దీవెన
సమ సమాజ నిర్మాణమే మా సంకల్పం...

అంబటి అంజయ్య అకాల మరణం తీరని లోటు

ప్రభుత్వ విప్ వేముల వీరేశం..



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన దివంగత అంబటి అంజయ్య దశదిన కర్మ కార్యక్రమం పెర్కకొండారం వై.ఎన్. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు హాజరై, దివంగత అంబటి అంజయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అంజయ్య అకాల మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామల శ్రీనివాస్, నకిరేకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల వెంకన్న, ఇటుకులపహాడ్ మాజీ సర్పంచ్ అల్లి సైదులు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్,శాలిగౌరారం మండల ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఇందనూరి శ్రీను, సాదుల నర్సయ్య,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

కె.ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్స్ ఎంపిక



ప్రజా దీవెన, కోదాడ: పట్టణంలోని కె. ఆర్.ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ఇటీవల 2026-27 విద్యా సంవత్సరంకు ఎన్. సి.సి యూనిట్ మంజూరైనది .ఈ సందర్భంగా శనివారంన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసారాణి ఆధ్వర్యంలో ఎన్.సి.సి విద్యార్థుల సెలక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి నల్గొండ నుండి సుబేదార్ మేజర్ హోనరీ లెఫ్ట్ నెంట్ మాధవరావు బృందం సుబేదార్ రాజన్ సింగ్ పవార్, హవల్ దార్ డి. రాము హాజరై విద్యార్థులకు దేహధారుడ్య పరీక్షలునిర్వహించారు.నలగొండ 3f() బెటాలియన్ కింద ఈ ఎన్.సి. సి యూనిట్ పనిచేస్తుందని తెలిపారు. ఎన్.సి .సి కి మొత్తంగా104 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుందని అందులో ఈ విద్యాసంవత్సరం 35 మంది మొదటి సంవత్సరం విద్యార్థ లను ఎంపిక చేశారు. విద్యార్థినులకు 33% రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఎన్ .సి .సి లో ప్రవేశం కోసం విద్యార్థులకు ఈరోజు ఎంపిక ప్రక్రియలోభాగంగా 1.2 కిలోమీటర్ల పరుగు పందెం,ఇతర శారీరక ధారుడ్య పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు.నల్గొండ బెటాలియన్ లెఫ్ట్ నెంట్,కళాశాల ఎన్.సి. సి ఆఫీసర్ టి.రాజు విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో కృషిచేశారు.ఈ కార్యక్రమానికి ఎన్.సి.సి' జ 'సర్టిఫికెట్ విద్యార్థి జి. ఉదయ్ హాజరై సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చందా అప్పారావు గారు కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఫ్రాన్సిస్ గారు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్‌ను ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలి



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం మాదారం గ్రామంలో శనివారం నిర్వహించిన కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తి ఎంతో ప్రమాదకరమైనదని, తాటి చెట్లు ఎక్కే సమయంలో గీత కార్మికులు తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్‌ను ప్రతి గీత కార్మికుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. సేఫ్టీ కిట్‌ను సక్రమంగా ఉపయోగించడం ద్వారా ప్రమాదాల ముప్పును తగ్గించుకోవచ్చని, కార్మికుల ప్రాణరక్షణకు భద్రతా పరికరాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వార్డెన్స్ ఎక్సైజ్ కానిస్టేబుల్ మంగా, ట్రైనర్స్ నోముల వెంకన్న, మొక్క నాగేశ్వరావు, ఆకుల రమేష్,బెల్లంకొండ లింగయ్య శాలిగౌరారం సొసైటీ అధ్యక్షులుగుజిలాల్ దేవేందర్, కర్నాటి శంకర్, బొడ్డు అంజయ్య, కుంభం పిచ్చయ్య, నిమ్మల రాములు, బండారు లింగయ్య,గీత కార్మికులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా, క్రీడలకు దగ్గరవ్వాలి

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

కలెక్టర్ ఎలెవన్ ఎస్పీ ఎలెవన్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో ఎస్పీ జట్టు విజయం



ప్రజా దీవెన, నల్లగొండ: విద్యార్థు లు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా కు బానిసలుగా మారకుండా క్రీ డ ల వైపు అడుగులు వేయాలని న ల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ పిలుపునిచ్చారు. చిన్న వయ స్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంచు కోవడం ద్వారా శారీరక దృఢ త్వంతో పాటు మానసిక ఉల్లా సం, ఆరోగ్యకరమైన ఆలోచనా విధానం అలవడుతాయని ఆ యన పేర్కొన్నారు. నేటి తరం పిల్లలు సెల్‌ఫోన్లు, సో షల్ మీడియాకు ఎక్కువ సమ యం కేటాయిస్తూ విలువైన స మయాన్ని వృథా చేసుకుంటు న్నారని, తోటి వారితో కలిసి మె లిసి ఉండే స్వభావం కూడా త గ్గుతోందని ఆవేదన వ్యక్తం చే శా రు. ముఖ్యంగా 10 నుంచి 18 ఏ ళ్ల వయస్సు పిల్లలను క్రీడల వై పు ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉ ందన్నారు. శనివా రం నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్, ఎ స్పీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వ హించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర ప వా ర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారు లు స్వయంగా బ్యాటింగ్, బౌలిం గ్‌లో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సా హం నింపారు.

ఎస్పీ జట్టుకు విజయం..

12 ఓవర్ల పాటు సాగిన ఈ ఉ త్కంఠభరిత మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్పీ ఎలెవన్ జట్టు 118 పరుగులు సాధిం చిం ది. అనంతరం లక్ష్య ఛేదనకు ది గిన కలెక్టర్ ఎలెవన్ జట్టు 107 పరుగులకే పరిమితమైంది. దీం తో 11 పరుగుల తేడాతో ఎస్పీ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు కలెక్టర్ ట్రోఫీ అం దజేసి అభినందించారు. ఈ పో టీలో బెస్ట్ బౌలర్‌గా ఇరుగు రవి, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా శ్రీరామ్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హరి బాబు వ్యక్తిగత ట్రోఫీలను అందు కున్నారు.

అధికారులకూ క్రీడలు అవసరమే

ప్రభుత్వ విధుల్లో నిత్యం బిజీగా ఉండే అధికారులు కూడా అప్పు డప్పుడు క్రీడల్లో పాల్గొనడం ద్వా రా శారీరక దృఢత్వాన్ని కాపాడు కోవడంతో పాటు మానసిక ఉల్లా సాన్ని పొందవచ్చని కలెక్టర్ తెలి పారు. సమాజానికి మంచి సందే శాన్ని అందించడంతో పాటు వి ద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొం దించడమే ఈ స్నేహపూర్వక మ్యాచ్ ప్రధాన ఉద్దేశమని వివ రించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ఎస్బీఐ సీఎస్ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ఇదే కార్యక్రమంలో కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక కార్పొరేటర్ సుభా ష్ కలిసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా సీఎస్ఆర్ నిధులు రూ. 1.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పీ రమే ష్, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ ప ద్మ బాబుగౌడ్, చీఫ్ మేనేజర్ శ్రీ రాములు, కలెక్టరేట్ బ్రాంచ్ మేనే జర్ ఆర్. సౌమిత, సమాచార శా ఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభి వృద్ధి అధికారి అక్బర్ అలీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్ట ర్ రాహుల్, కామెంటేటర్ గిరిబా బు, రెవెన్యూ, పోలీసు అధికారు లు తదితరులు పాల్గొన్నారు.





మునుగోడు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక అప్పీల్

మునుగోడుపై ప్రభుత్వం ప్ర త్యేక దృష్టి సారించాలి



ప్రజా దీవెన, మునుగోడు: మునుగోడు నియోజకవర్గ అ భి వృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించి, వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చాలని స్థానిక ఎమ్మెల్యే కోమ టి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. కొ డంగల్ నియోజకవర్గానికి రూ. 9 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ప్రభు త్వం.. మునుగోడు ప్రజలకు కూ డా సమాన ప్రాధాన్యత ఇ వ్వా లని ప్రశ్నించారు. మునుగోడు ప్ర జలు ఏం పాపం చేశారని, తమ నియోజకవర్గానికి నిధులు ఎం దుకు రావడం లేదని ఆయన ఆ వేదన వ్యక్తం చేశారు. మునుగో డులోని పీఆర్ఆర్ గార్డెన్స్‌లో ని ర్వహించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షుడు, మునుగోడు ఎంపీపీఎస్ ప్రధానో పాధ్యాయుడు సుంకరి బిక్షం గౌ డ్ ఉద్యోగ విరమణ కార్యక్రమా నికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షం గౌడ్‌ను ఘనం గా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సం దర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లా డుతూ.. కృషి, పట్టుదల, దీక్షకు మారుపేరు సుంకరి బిక్షం గౌడ్ అ ని కొనియాడారు. ఉపా ధ్యాయు డిగా అంకితభావంతో పనిచేస్తూ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు విశేషంగా కృషి చేశా రని ప్రశంసించారు. ఇలాంటి ని బద్ధత కలిగిన వ్యక్తులకు ఉద్యోగ విరమణ అనేది ఉ ండదని, ఇకపై కూడా సమాజానికి సేవలందిం చాలని ఆకాంక్షించారు. సమాజం లో అవినీతి పెరిగిపోతున్న దని, దానిని అరికట్టినప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. నాయకులు నీ తినిజాయితీలతో వ్యవహరిస్తేనే ప్రజలకు మంచి పాలన అందు తుందని అన్నారు.

బీసీలకు రాజకీయ ప్రాధా న్యత కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ పేదలు, బడుగు బ లహీన వర్గాల పార్టీ అని పేర్కొ న్న రాజగోపాల్ రెడ్డి.. బీసీలకు రాజకీయంగా పెద్దపీట వేయా లనే ఉద్దేశంతోనే బీసీ వర్గానికి చెందిన సుంకరి బిక్షం గౌడ్‌కు పీ ఆర్టీయూ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలని తాను ప్రయ త్నించినట్లు వెల్లడించారు. ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని, వారి నిర్ణయానికి ప్రాధాన్యత ఇవ్వాల ని అన్నారు.



మునుగోడుకు నిధులకే టా యిం పులో వివక్ష వద్దు

కొడంగల్ అభివృద్ధికి నిధులు కేటాయించడాన్ని తాను వ్యతి రేకించడం లేదని, అయితే ము నుగోడు వంటి వెనుకబడిన ప్రాం తాలకు కూడా సమానంగా నిధు లు కేటాయించాలని కోరుతున్నా నని స్పష్టం చేశారు. ముఖ్యమం త్రి అదృష్టం కలిసి వచ్చి పదవి లోకి రావడాన్ని తాను తప్పుపట్ట డం లేదని, కానీ అన్ని నియోజ కవర్గాలను సమానంగా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉం దని వ్యాఖ్యానించారు. ప్రపంచం లోనే అత్యధిక ఫ్లోరైడ్ సమస్య తో బాధపడిన ప్రాంతాల్లో మును గోడు ఒకటని గుర్తుచేస్తూ.. ని యోజకవర్గాన్ని అభివృద్ధి ప థంలో ముందుకు తీసుకెళ్లాలన్న తపన తనకు ఉ ందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసి న ట్లు తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలకు న్యా యం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మునుగోడుతో పాటు ఇతర వెనుకబడిన నియోజక వ ర్గాలను గుర్తించాలని, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగు ణంగా ప్రత్యేక నిధులు కేటాయిం చి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు.ఉపాధ్యాయుడిగా సుంకరి బిక్షం గౌడ్ అందించిన సే వలను అభినందిస్తూనే.. ము నుగోడు అభివృద్ధి, ఫ్లోరైడ్ స మస్య పరిష్కారం, ప్రాంతీయ స మానత్వం వంటి అంశాలను ఎ మ్మెల్యే తన ప్రసంగంలో ప్రధా నంగా ప్రస్తావించారు.

డిండి ప్రాజెక్టుకు ఏదుల నుంచి నీళ్లు తేవడం అసాధ్యం

టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్య

గోదావరి,కృష్ణా నదుల అనుసంధానమే ప్రధానం

కాళేశ్వరం అదనపు టీఎంసీతో బస్వాపూర్ మీదుగా డిండికి నీటిని తరలించాలి

ఎల్లూరు పంపుహౌస్ డిజైన్ మార్పుతో పాలమూరుకు అన్యా యం

సీఎం రేవంత్ రెడ్డి రేసుగుర్రం కాదు కీలుగుర్రంగా మారిపోయా రు

ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా మిగిలింది





ప్రజా దీవెన, డిండి: ఉమ్మడి న ల్లగొండ జిల్లా ఎదుర్కొంటున్న సా గు, తాగునీటి సమస్యలకు గో దావరి, కృష్ణా నదుల అనుసంధా నమే శాశ్వత పరిష్కారమని తె లంగాణ రక్షణ సేన చీఫ్ కల్వ కుంట్ల కవిత స్పష్టం చేశారు. డిం డి రిజర్వాయర్‌కు ఏదుల నుంచి నీటిని తరలిస్తామంటూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రక టనలు ఆచరణ సాధ్యం కానివని విమర్శించారు. ఏదులకే రెండు టీఎంసీల నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో అక్కడి నుంచి డిండి కి నీళ్లు ఎలా తెస్తారని ప్రశ్నించా రు.శనివారం డిండి రిజర్వాయ ర్‌ను సందర్శించిన కవిత.. నదు ల అనుసంధానం, సాగునీటి ప్రా జెక్టుల నిర్మాణం, పంపుహౌస్‌ల సాంకేతిక అంశాలపై పవర్‌పా యింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ని పుణులు, ఇంజనీర్లతో చర్చించిన అనంతరం రూపొందించిన ప్ర త్యామ్నాయ ప్రతిపాదనలను వివరించారు.

ఏదుల నుంచి డిండికి నీళ్లు ఎలా తెస్తారు?

శ్రీశైలం నుంచి పాలమూరు,రం గారెడ్డి ప్రాజెక్టుకే రెండు టీఎంసీల నీటిని తీసుకోవడం కష్టంగా ఉ న్నప్పుడు డిండి వరకు నీటిని ఎలా తరలిస్తారని కవిత ప్రశ్నిం చారు. గతంలో శ్రీశైలం నుంచి నీ టిని తీసుకునే స్థాయి 800 అడు గులుగా ఉండగా, ప్రస్తుతం 820 అడుగులకు పెరిగిన విషయాన్ని గుర్తుచేశారు.ఎల్లూరు పంపుహౌ స్‌ను ఓపెన్‌కట్ విధానం నుంచి అండర్‌గ్రౌండ్ విధానానికి మా ర్చ డం వల్లే అనేక సాంకేతిక సమ స్యలు తలెత్తాయని ఆరోపించా రు. అప్రోచ్ చానల్ సామర్థ్యం 140 మీటర్ల నుంచి 50 మీటర్లకు తగ్గిపోయిందని పేర్కొన్నారు. ఎ ల్లూరు పంపుహౌస్ నిర్మాణం సం దర్భంగా చేపట్టిన బ్లాస్టింగ్‌ల కా రణంగా కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక పంపు దెబ్బతిన్నదని తెలిపా రు.ఇప్పటికే ఉన్న సమస్యలను పరి ష్కరించకుండా మరో 0.6 టీ ఎం సీల నీటి కోసం కొత్తగా పం పుహౌ స్ నిర్మాణానికి ప్రయ త్ని స్తే కల్వ కుర్తి, పాలమూరు ప్రా జె క్టులకు ప్రమాదం పొంచి ఉంటుం దని హెచ్చరించారు. ఏ ప్రాతి ప దికన ఏదులను డిండి ప్రాజెక్టు కు సోర్స్ పాయింట్‌గా ప్రకటిస్తు న్నారో ప్రభుత్వం స్పష్టం చేయాల ని డి మాండ్ చేశారు.

గోదావరి జలాలతోనే డిండికి నీళ్లు

డిండి ప్రాజెక్టుకు నీటిని అందిం చేందుకు కాళేశ్వరం అదనపు టీ ఎంసీని వినియోగించి బస్వా పూర్ రిజర్వాయర్ మీదుగా డిం డి ఎత్తిపోతలకు నీటిని తరలిం చాలన్నది తమ ప్రతిపాదనగా కవిత వెల్లడించారు. బస్వాపూర్ రిజర్వాయర్ పనులు ఇప్పటికే 8 0 శాతం పూర్తయ్యాయని, మిగి లిన పనులను వేగవంతం చేస్తే డిండి ప్రాంతానికి నీటిని అందిం చడం సులభమవుతుందని వి వ రించారు.శివన్నగూడెం, కిష్టరా యిపల్లి ప్రాజెక్టులు పూర్తికాకపో యినా మల్లన్నసాగర్ నుంచి గో దావరి జలాలను తరలించే అవ కాశాలున్నాయని చెప్పారు. బ స్వాపూర్ నుంచి ఉల్పరకు కూ డా నీటిని అందించవచ్చన్నారు. కొండపోచంపల్లి, షామీర్‌పేట చె రువు మార్గాల ద్వారా శివన్నగూ డెంకు గోదావరి నీటిని తరలించే అవకాశాలను వివరించారు. గో దావరి, కృష్ణా నదులను అను సంధానం చేయడం ద్వారా రెం డు ప్రాంతాల నీటి అవసరాలను తీర్చవచ్చని, నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్యకు కూడా దీర్ఘకాలిక పరి ష్కారం లభిస్తుందని పేర్కొన్నా రు. గతంలోనే మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ఆలోచనకు ప్రాధాన్యత ఇచ్చారని, ఎస్సా రె స్పీ ద్వారా నల్లగొండ వరకు నీటి ని అందించేలా కాలువల వ్యవస్థ ను రూపొందించారని గుర్తుచేశా రు.

గత ప్రభుత్వాల తప్పిదాలతో ప్రా జెక్టులు పెండింగ్

తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్ర జలకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైం దని కవిత విమర్శించారు. గతం లో తొమ్మిదిసార్లు సర్వేలు చేసి నప్పటికీ డిండి ప్రాజెక్టుకు సరైన సోర్స్ పాయింట్‌ను గుర్తించలేక పోయారని తెలిపారు. ఆనాటి ప్ర భుత్వంలో భాగస్వామిగా ఉ న్నందుకు ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. బస్వాపూర్ పను లను పూర్తిచేయకుండా గంధ మ ల్ల ప్రాజెక్టు పనులను ప్రారం భిం చడం వెనుక ఉద్దేశమేంటని ప్ర శ్నించారు. ముందుగా అసం పూ ర్తి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్ర జ లకు మేలు చేయాలని సూచిం చారు.

ప్రశ్నించేది.. పరిష్కారం చూపిం చేది మేమే

రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా వాటికి పరిష్కార మార్గాలను కూ డా చూపిస్తున్నామని కవిత అ న్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలోనూ ప్రత్యా మ్నాయాలను సూచించామని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించా ల్సిన బీఆర్ఎస్ పార్టీ నాన్ పె ర్ఫార్మింగ్ అసెట్‌గా మారిపో యిందని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రేసు గుర్రంలా భావించి ప్రజలు అవ కాశం ఇస్తే, ఆయన కీలుగుర్రంగా మారిపోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచారని ఆరో పించారు. కరువు పరిస్థితుల్లో పంటలు వేయవద్దని సూచిస్తు న్న ప్రభుత్వం, రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తుందో స్పష్టం చే యాలని డిమాండ్ చేశారు. పం టలు వేయని రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించా లని కోరారు.

నల్లగొండలో చిన్న రిజర్వాయర్లు నిర్మిస్తాం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇటీవ ల మళ్లీ ఫ్లోరైడ్ కేసు నమోదవ డం ఆందోళన కలిగిస్తోందని కవి త అన్నారు. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలం టే కనీసం 40 ఏళ్లపాటు ఈ ప్రాం త భూములు నదీ జలాలతో త డవాల్సిన అవసరం ఉ ందన్నా రు.తాము అధికారంలోకి వస్తే న ల్లగొండ జిల్లాలో చిన్నచిన్న రిజ ర్వాయర్లను నిర్మించి నీటి స మస్యకు పరిష్కారం చూపుతా మని హామీ ఇచ్చారు. జూరాల నుంచి శ్రీశైలం వరకు సుమారు 200 కిలోమీటర్ల పరిధిలో కొత్త ప్రాజెక్టుల నిర్మాణంపై గత ప్రభు త్వాలు నిర్లక్ష్యం చేశాయని విమ ర్శించారు. మరోవైపు సన్నబియ్యం అందు బాటులో ఉన్నప్పటికీ ధరలు పె రగడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. మిల్లర్ల అక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమేయం ఉందని విమర్శించారు. నల్లగొం డ జిల్లాకు చెందిన రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి ఈ ప్రాంతంలోని రహదా రుల దుస్థితిపై ప్రత్యేక దృష్టి పె ట్టాలని సూచించారు.

మహిళా రైతుల కష్టాలు చూసి చలించిన కవిత

డిండి ప్రాజెక్టు పర్యటన సంద ర్భంగా చందంపేట మండలం పో లేపల్లి రైతు వేదిక వద్ద వేరుశనగ విత్తనాల కోసం ఉదయం నుంచి ఎదురుచూస్తున్న మహిళా రైతు లను చూసి కవిత చలించిపో యారు. ఉదయం నుంచి సా యంత్రం వరకు విత్తనాల కోసం ప డిగాపులు కాస్తున్న రైతుల స మస్యలను అడిగి తెలుసుకున్నా రు.గత ఏడాది 1,100 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీ చే యగా, ఈ ఏడాది కేవలం 600 క్వింటాళ్లు మాత్రమే కేటాయిం చడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళా రైతులు ఆమె దృష్టికి తీసుకొ చ్చారు. వెంటనే నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో ఫోన్‌లో మాట్లా డిన కవిత.. రైతుల ఇబ్బందుల ను వివరించారు. స్పందించిన క లెక్టర్, ఎదురుచూస్తున్న మహిళా రైతులకు తక్షణమే విత్తనాలు పంపిణీ చేయాలని అధికారుల ను ఆదేశించారు. ఇంకా ఎంతమే ర విత్తనాలు అవసరమో రైతుల వివరాలు సేకరించి ఇండెంట్ పం పాలని సూచించారు.కలెక్టర్ ఆదే శాలతో అధికారులు వెంటనే వే రుశనగ విత్తనాల సంచులను మ హిళా రైతులకు అందజేశారు. దీంతో చాలాసేపటి నుంచి ఎదు రుచూస్తున్న రైతులు ఊపిరి పీ ల్చుకున్నారు.మొత్తంగా డిండి నీటి సమస్యకు ఏదుల ప్రతిపా దన కాకుండా గోదావరి--కృష్ణా నదుల అనుసంధానమే శాశ్వత పరిష్కారమని, తమ పార్టీ అధి కారంలోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేసి నల్లగొండకు సా గు, తాగునీటి భద్రత కల్పిస్తామ ని కవిత స్పష్టం చేశారు.

కార్తిక మాసంలో పంచారామ క్షేత్రాలకు స్పెషల్ బస్సులు



నల్లగొండ, నవంబర్ 7 : కార్తిక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం నల్లగొండ డిపో నుండి పంచారామ క్షేత్రాలకు ప్రతి ఆదివారం సాయంత్రం స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య తెలిపారు.

ప్రతి ఆదివారం సాయంత్రం 7.00 గంటలకు బయలుదేరే ఈ బస్సుల ద్వారా భక్తులు సోమవారం దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.

బస్సులు బయలుదేరే తేదీలు :

నవంబర్ 08, 15, 22, 29 మరియు డిసెంబర్ 06

టికెట్ ధరలు : పెద్దలకు – రూ. 2000 /– మాత్రమే

పిల్లలకు – రూ. 1300 /– మాత్రమే

కావున భక్తులు, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మేరీ లావణ్య కోరారు. 9063405696, 9959844918 ఈ నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

దీపావళి సంబరాల్లో అప్రమత్తత అవసరం

యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు



యాదగిరిగుట్ట : దీపావళి పర్వదినాన్ని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పాటు తగిన భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున.. టపాసులు కాల్చే సమయంలో చిన్నారులు, తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నారులను ఒంటరిగా బాణసంచా కాల్చనివ్వకూడదని, తల్లిదండ్రులు, కుటుంబంలోని పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా చూడాలని సూచించారు. బాణసంచాను ఇళ్ల లోపల, బాల్కనీల్లో, ఇరుకైన సందుల్లో, విద్యుత్ వైర్లు, వాహనాలు, గడ్డివాములు ఉన్న చోట్ల కాల్చొద్దని, విశాలమైన మైదానాలు, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే కాల్చాలన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా నిప్పురవ్వలు పడితే వెంటనే ఆర్పేందుకు వీలుగా కనీసం రెండు బకెట్ల నీరు, ఇసుకను బాణసంచా కాల్చే ప్రదేశంలో సిద్ధంగా ఉంచుకోవాలని, టపాసులు కాల్చే సమయంలో పిల్లలకు వదులుగా ఉండే నైలాన్, సిల్క్, పాలిస్టర్ దుస్తులు వేయొద్దని పేర్కొన్నారు. బాణసంచాను చేతుల్లో పట్టుకుని వెలిగించడం, ఇతరుల మీదికి విసరడం వంటి సాహసాలు అస్సలు చేయొద్దని.. మతాబులు, కాకరపువ్వొత్తులు, తారాజువ్వలు వెలిగించేటప్పుడు పొడవైన అగర్‌బత్తీలు, కొవ్వొత్తులను ఉపయోగించాలని సూచించారు. ఒకసారి వెలిగించి పేలకుండా ఆగిపోయిన బాణసంచా దగ్గరికి వెంటనే వెళ్లరాదని, వాటిపై నీళ్లు పోసి నిర్వీర్యం చేయాలి తప్ప చేతులతో ముట్టుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా అనుకోని అగ్నిప్రమాదం సంభవించినా, శరీరానికి కాలిన గాయాలైనా వెంటనే ఆ ప్రాంతంపై చల్లని నీరు పోయాలని.. నూనెలు, పసర్లు రాయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నియమాలు పాటిస్తూ పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలన్న ఆయన.. ఈ సందర్భంగా ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

చీకటిని పారదోలే దివ్య దీపుల దీపావళి

పూలు, దీప ప్రమిదల దుకాణాల వద్ద బారులు తీరిన జనాలు

జోరుగా సాగుతున్న మిఠాయిల అమ్మకాలు



ప్రజా దీవెన, తుంగతుర్తి: భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరూ సమైక్యంగా, ఆనంద ఉ త్సాహాలతో జరుపుకునే పండుగే దివ్య దీపుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీపుల శోభావళి ఈ పండుగ. ఈ సంవత్సరం నవంబర్ 8, 9, తేదీలలో అనగా ఆది సోమ వారాలలో దీపావళి పండుగ రావడం జరిగింది ముందు రోజు ఇళ్లలో మంగళహారతులు ఇవ్వడం దీపావళి పండుగలు జరుపుకుంటారు అలాగే తొమ్మిదో తేదీన వ్రతాలు పూజలు చేసుకుంటారు ఈ పండుగ ప్రతి ఏటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశిని నరక చతుర్దశిగా జరుపుకుంటారు.

నరకాసురుని వధ - నరక చతుర్దశి కథ

నరకాసురుడు అనే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు, భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. నరకాసురుడి అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో, ఆ రోజు నరక చతుర్దశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు, పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్టమైంది.



అయోధ్యలో దీపావళి

అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతోంది. నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమావాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజలు దీపాలతో తోరణాలు వెలిగించి, బాణసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

పండుగ సోయగాలు

దీపమాలికల శోభతో వెలుగొందే గృహంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు – ఇవే ఈ దివ్య దీపావళి సోయగాలు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. అమావాస్య నాడు సాయంత్రం ప్రదోష సమయంలో గృహాల్లో నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి, లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఇళ్ల ముందు రంగవల్లులు తీర్చిదిద్దడం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణ

కేదారేశ్వర వ్రతాలు ధనలక్ష్మి పూజలు

దీపావళి పర్వదిన సందర్భంగా పట్టణాలలో గ్రామాలలో ప్రజలు కేదారేశ్వర వ్రతాలు ధనలక్ష్మి పూజలు జరుపుకుంటారు వారి వారి ఇళ్లలో ఈ పూజలు నిర్వహించుకుంటారు దీపావళి పర్వదిన సందర్భంగా వివిధ రకాల మిఠాయిలు చేసుకుని ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకుంటారు సాయంత్రం కాగానే ఇళ్ళ ముందు దీపాల వరసలతో మహిళలు కనిపిస్తారు కొంతమంది తమ ఇళ్ళను విద్యుత్ దీపాలతో అలంకరించుకోగా మరికొందరు దైవ ప్రమిదలతో కొవ్వొత్తులతో దీపాల వరసలు పెట్టుకుంటారు పిల్లలు పెద్దలు కలిసి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటారు తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇప్పటికే దీపావళి పండుగ శోభ కనిపిస్తుంది పట్టణాలు గ్రామాల్లోని ఇల్లన్నీ బంధువులతో పిల్లలతో కళకళలాడుతున్నాయి వివిధ రకాల దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి ఏది ఏమైనా దీపావళి పండుగ అత్యంత ఆనందంతో సంబరాలతో జరుపుకునే పండుగ

దీపావళి పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకుందాం!

EMRI GHS-Telangana

108 అత్యవసర సేవల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బి.సుధాకర్

దీపావళి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా సూచనలు



దీపావళి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ EMRI గ్రీన్ హెల్త్ సర్వీసెస్ (EMRI GHS) -- 108 అత్యవసర సేవల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు, దీపావళి అనేది దేశవ్యాప్తంగా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే దీపాల పండుగ. అయితే, చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగా ఈ ఆనందకరమైన పండుగ ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా బాణసంచా పేల్చే సమయంలో అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు మరియు ఇతర ప్రమాదాలు సంభవించవచ్చు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చు. 2025 సంవత్సరానికి సంబంధించిన గతంలో పేర్కొన్న గణాంకాల ప్రకారం, సాధారణ రోజుల్లో 1,766 మంది అగ్నిప్రమాదాల కారణంగా గాయపడగా, ఒక్క దీపావళి రోజునే బాణసంచా ప్రమాదాల కారణంగా 1,699 మంది ప్రమాదాలకు గురయ్యారు. ఈ గణాంకాలు ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. EMRI GHS స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ శ్రీ బి. సుధాకర్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తం గా ప్రతి మండలంలో అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచుతూ 108 అత్యవసర సేవలు 24 గంటల పాటు ప్రజలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు కంటికి సంబంధించిన కాలిన గాయాలు లేదా ఇతర అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు వెంటనే 108కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

బాణసంచా కాల్చేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు

బాణసంచాను ఇళ్లలో కాకుండా విశాలమైన బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే కాల్చాలి. ఇళ్లు, వాహనాలు మరియు మండే స్వభావం కలిగిన వస్తువులకు దూరంగా ఉండాలి.

అధిక శబ్దం వచ్చే బాణసంచాను వీలైనంత వరకు నివారించాలి. ఇది శబ్ద కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు చిన్నపిల్లలు, వృద్ధులకు రక్షణ కల్పిస్తుంది. శరీరానికి సౌకర్యవంతంగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. వదులుగా ఉండే లేదా సులభంగా మండే సింథటిక్ దుస్తులను ధరించకూడదు. బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా పాదరక్షలు ధరించాలి. చిన్నపిల్లలు పెద్దవారి పర్యవేక్షణలో మాత్రమే బాణసంచా కాల్చాలి. అవసరమైన సందర్భాల్లో కళ్లకు రక్షణగా గాగుల్స్, మాస్క్ ధరించాలి.

చేతిలో బాణసంచా పట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చకూడదు. నేలపై ఉంచి, తగినంత దూరం పాటిస్తూ కాల్చాలి. అనుకోని అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు దగ్గరలో ఒక బకెట్ నీరు లేదా ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి. పేలని టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదు. అగ్నిప్రమాదాలు మరియు కాలిన గాయాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు

ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సహాయం కోసం 108కు కాల్ చేయాలి.

కాలిన గాయాలపై ఐస్ ఉపయోగించకుండా, శుభ్రమైన సాధారణ చల్లటి ప్రవహించే నీటితో 20 నిమిషాల పాటు చల్లబరచాలి. గాయపడిన ప్రాంతాన్ని శుభ్రమైన, మెత్తటి వస్త్రంతో లేదా స్టెరైల్ డ్రెస్సింగ్‌తో వదులుగా కప్పాలి. కాలిన గాయాలపై కొబ్బరి నూనె, ఇంకు, టూత్‌పేస్ట్ లేదా ఇతర గృహ సంబంధిత పదార్థాలను పూయకూడదు. కాలిన గాయాలపై ఏర్పడిన బొబ్బలను పగలగొట్టకూడదు. చర్మానికి అంటుకున్న దుస్తులను బలవంతంగా తొలగించకూడదు. వైద్యుల సూచన మేరకు మాత్రమే ఆయింట్‌మెంట్లు ఉపయోగించాలి. తప్పనిసరిగా వైద్య చికిత్స పొందాలి. మన చిన్నపాటి జాగ్రత్త... మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చు. బాధ్యతాయుతంగా, సురక్షితంగా దీపావళి జరుపుకుందాం.

EMRI GHS -- 108 అత్యవసర సేవల తరఫున ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు!

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





ప్రజా దీవెన నల్లగొండ రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నూతన గృహాల్లో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గడచిన మూడేళ్లలో ఎంతో మంది పేదవారు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లను పొంది జీవితాలలో వెలుగులను నింపుకున్న సందర్భంగా వారి జీవితాలలో మరింత వెలుగులు తీసుకు రావాలన్న ఉద్దేశంతో ప్రత్యేకించి ఈ దీపావళికి "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" పేరున వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నల్గొండ మండలంలోని జీకే అన్నారం గ్రామంలో నిర్వహించిన "మాఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ యజమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వము మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఉన్నాయని వారి సుఖ సంతోషాలను అడిగి తెలుసుకున్నారు. పేర్ల లక్ష్మమ్మ నిర్మించుకున్న నూతన గృహాన్ని లబ్ధిదారులతో కలిసి ప్రవేశం చేయించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం ఎలా ఉందని లక్ష్మమ్మను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడం వల్ల తమకు ఎంతో అండగా నిలిచిందని, సొంతింటి కల నెరవేరిందని లక్ష్మమ్మ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మరో మూడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం తీసుకుని ఇల్లు నిర్మించుకున్న మరో లబ్ధిదారురాలు రజిత తో మాట్లాడారు . ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ నూతన ఇందిరమ్మ ఇంట్లో దీపాలు వెలిగించి దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఇందుకు సంబంధించిన ఫొటోలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' ఫొటోస్ ఇందిరమ్మయాప్‌లో అప్‌లోడ్ చేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. దీపావళి పండుగ రోజున జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని ప్రతి ఇంటికి మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి స్టిక్కర్ ను అతికించుకోవాలని అలాగే ఇంట్లో నివారందరూ దీపాలు వెలిగించి ఒక ఫోటో తీసుకుని యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ దీపావళి పండుగ జిల్లాలోని ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక స్థోమతకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ లోకి లాల్ , జిల్లా పశుసంవ ర్ధక శాఖ అధికారి రమేష్ ,హౌ సింగ్ డి ఈ వెంకటేశ్వ ర్లు ,ఎం పీడీవో యాకూబ్ నాయక్ , సర్పంచ్ మల్లికార్జునరెడ్డి , లబ్ధిదా రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐ ఎల్ పి ఎ 6వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్



ప్రజా దీవెన హనుమకొండ: హనుమకొండ జిల్లా కేంద్రం 'డి' కన్వెన్షన్ లో ఈ నెల నవంబర్ 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మహబూబాబాద్ వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నాయకులు, ఐ ఎల్ పి ఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని, భారత రాజ్యాంగం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథమే కాదని బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక వాహనమని అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు.

బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై ఫహీమొద్దీన్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్, ప్రొఫెసర్ వెంకయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, ఆదర్శ విద్యా సంస్థ చైర్మన్ బూర విద్యాసాగర్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్, బ్యాంసెఫ్ నాయకులు ఎ సంతోష్ కుమార్, ఐ ఎల్ పి ఎ నాయకులు తిప్పన డాంగే, తీగల జీవన్ గౌడ్, వి.ఎం. కృష్ణారెడ్డి, గజ్జల వెంకట్ రెడ్డి, అనంత ఆంజనేయులు, భానుప్రియ, చిల్ల రమేష్, టి. డేవిడ్, మహమ్మద్ ముధసిర్ అహ్మద్, వెంకటయ్య ముదిరాజ్ తదితర మేధావులు హాజరవుతారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు విలాసాగరం సురేందర్ గౌడ్, తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటరత్నం, ఉపాధ్యక్షులు నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి టి. సైదులు, మహబూబాబాద్ బార్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జంగం సిద్ధార్థ, ఐ ఎల్ పి ఎ తొర్రూరు బార్ అధ్యక్షులు వలపు మధుసూదన్, కలవకొలను ప్రవీణ్ రాజు, తొర్రూరు న్యాయవాదులు పల్లవి, నాగరాజు, చంద్రయ్య, మహేష్, ఐలోని, శ్రీధర్, యాకేందర్, రమేష్, మహబూబాబాద్ న్యాయవాదులు ఆరేళ్లి శ్రీనివాస్, దర్శనం రామకృష్ణ, బాలాజి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, వాసం ఆనంద్, రాజమణి, మందుల శ్రీనివాస్, హరిబాబు, నర్సంపేట న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, షేక్ రహీమోద్దీన్, దొంతి సాంబయ్య, మోటూరి రవి, రోజ, పండగ శ్రీనివాస్, శివ తదితరులు హాజరయ్యారు.

ప్రెస్ స్టిక్కర్‌పై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధా?

జర్నలిస్టుల గుర్తింపు ముఖ్యం.. మరే వారి జీవన భద్రత పట్టదా?

తెలంగాణ ప్రభుత్వానికి జర్నలిస్టులంటే గుర్తింపు కార్డులు, అక్రిడిటేషన్లు, వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు మాత్రమే గుర్తుకొస్తున్నాయా?

జర్నలిస్టుల హక్కులు, వారి కుటుంబాల జీవన భద్రత, మీడియా సంస్థల్లో వారికి అందాల్సిన కనీస వేతనాల గురించి మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదు?

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై 'ప్రెస్' అనే పదాన్ని, ప్రెస్ లోగోలను వినియోగించుకునే విషయంలో కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులే తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు ఉపయోగించాలని స్పష్టం చేసింది. నకిలీ జర్నలిస్టుల పేరుతో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశం మంచిదే. వృత్తి గౌరవాన్ని కాపాడటానికి నిబంధనలు ఉండాల్సిందే. అయితే ఈ నిబంధనల అమలులో సమానత్వం, నిష్పాక్షికత కూడా ఉండాలి కదా!

మరి మిగతా నిబంధనల విషయంలో ఈ కఠినత్వం ఎక్కడికి పోతోంది?

ప్రెస్ స్టిక్కర్ల విషయంలోనే ప్రభుత్వ యంత్రాంగం ఇంత వేగంగా స్పందిస్తుంటే, వాహనాలపై అనధికారికంగా వాడుతున్న వీఐపీ గుర్తులు, అధికార హోదాను సూచించే లోగోలు, అనుమతి లేని సైరన్లు, మోతాదుకు మించిన శబ్దంతో మోగించే హారన్ల విషయంలోనూ ఇదే స్థాయిలో చర్యలు ఎందుకు కనిపించడం లేదు? ట్రాఫిక్ నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి కదా! చట్టం ముందు జర్నలిస్టు ఒకరే కాదు, అధికారం ఉన్నవారు కూడా సమానమే కదా!

ప్రభుత్వం గుర్తింపు విషయంలో ఒక వర్గానికి నిబంధనలు విధిస్తే, అదే రహదారిపై తిరిగే ఇతర వాహనాల విషయంలోనూ చట్టాన్ని సమానంగా అమలు చేయాలి. ప్రెస్ అనే పదాన్ని దుర్వినియోగం చేయడం తప్పయితే, వీఐపీ హోదాను దుర్వినియోగం చేయడం కూడా తప్పే కదా!

అసలు జర్నలిస్టు అంటే అక్రిడిటేషన్ కార్డు ఉన్నవారేనా?

జిల్లా కలెక్టర్లు, సమాచార శాఖ అధికారులు అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. అది ప్రభుత్వ పరంగా ఒక గుర్తింపు మాత్రమే. కానీ ఒక మీడియా సంస్థలో పనిచేస్తూ రోజూ వార్తలు సేకరించే విలేకరి, కెమెరామెన్, డెస్క్ జర్నలిస్టు, స్ట్రింగర్ వంటి మీడియా ఉద్యోగుల వృత్తిపరమైన ఉనికిని కేవలం ఒక కార్డు ఆధారంగా నిర్ణయించగలమా?

అక్రిడిటేషన్ పొందని ప్రతి ఒక్కరూ జర్నలిస్టులు కాదని చెప్పడం సరైన విధానం కాదు. అక్రిడిటేషన్ అనేది ప్రభుత్వ సౌకర్యాలు, అధికారిక కార్యక్రమాలకు ప్రవేశం, సమాచార సేకరణకు సంబంధించిన గుర్తింపు. జర్నలిజం అనేది ప్రజలకు సమాచారం అందించే వృత్తి. ఈ రెండింటి మధ్య తేడాను ప్రభుత్వం గుర్తించాలి. గుర్తింపు కార్డు ఇచ్చే ప్రభుత్వానికి.. కనీస వేతనాలు ఇప్పించే బాధ్యత లేదా? ఇక్కడే అసలైన ప్రశ్న మొదలవుతుంది. ఒక మీడియా సంస్థలో పనిచేసే జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ ఇస్తుంది. అతను జర్నలిస్టుగా పనిచేస్తున్నాడని గుర్తిస్తుంది. మరి అదే జర్నలిస్టుకు ఆ మీడియా యాజమాన్యం న్యాయమైన వేతనం చెల్లిస్తోందా లేదా అని ఎందుకు ప్రశ్నించడం లేదు?

కొన్ని మీడియా సంస్థల్లో జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. మరికొన్ని చోట్ల నెలల తరబడి జీతాలు ఆలస్యమవుతున్నాయని, కొందరు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని వృత్తి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

రోజంతా ఎండనకా, వాననకా తిరుగుతూ వార్తలు సేకరించాలి. ప్రమాదాలు, రాజకీయ సమావేశాలు, ప్రజా సమస్యలు, అధికారుల పర్యటనలు.. ఇలా నిరంతరం విధుల్లో ఉండాలి. కానీ నెలాఖరుకు చేతికి అందే వేతనం కుటుంబ పోషణకు సరిపోకపోతే ఆ జర్నలిస్టు జీవితం ఎలా సాగాలి?

జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ పరిస్థితులు, సేవా నిబంధనలకు సంబంధించి 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం, వేతన బోర్డు సిఫారసులు వంటి చట్టపరమైన వ్యవస్థలు ఉన్నాయి. వాటి అమలులో రాష్ట్ర ప్రభుత్వాలకూ బాధ్యత ఉంది. మరి తెలంగాణ కార్మిక శాఖ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల వేతనాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తోందా? చట్టబద్ధంగా అందాల్సిన వేతనాలు అందుతున్నాయా లేదా అని పరిశీలిస్తోందా? ఉల్లంఘనలకు పాల్పడే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటోందా?

ఈ ప్రశ్నలకు ప్రభుత్వం, కార్మిక శాఖ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మీడియా యాజమాన్యాలకు ఒక న్యాయం.. జర్నలిస్టులకు మరో న్యాయమా?

ప్రభుత్వం నుంచి ప్రకటనలు, ప్రకటనల రూపంలో ఆదాయం, ఇతర వాణిజ్య ప్రయోజనాలు పొందే మీడియా సంస్థలు తమ ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ బాధ్యత తీసుకోవాలి.

జర్నలిస్టుల శ్రమతో సంస్థలు నడుస్తున్నప్పుడు, ఆ శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వడం యాజమాన్యాల కనీస బాధ్యత.

ప్రభుత్వం కూడా అక్రిడిటేషన్ జారీ చేసే ముందు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, వారి వేతన చెల్లింపులు, ఉద్యోగ భద్రత వంటి అంశాలను పర్యవేక్షించే పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయాలి. నిబంధనలు కేవలం జర్నలిస్టులపై కాకుండా మీడియా యాజమాన్యాలపైనా సమానంగా అమలుకావాలి.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే ప్రతి పౌరుడికి జర్నలిస్టు లక్షణం ఉంటుంది!

ప్రశ్నించడం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఒక్క మీడియా ప్రతినిధులకే పరిమితం కాదు. ప్రజా సమస్యలపై నిలదీసే ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ ఉంది. అయితే వృత్తిపరమైన జర్నలిజానికి ప్రత్యేక బాధ్యతలు, ప్రమాణాలు, నైతిక విలువలు ఉంటాయి. వాటిని కూడా విస్మరించలేం.

అక్రిడిటేషన్ కార్డు ఉన్నవారే ప్రశ్నించాలి, మిగతావారు మౌనంగా ఉండాలనే భావన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరం కాదు. ప్రజల తరఫున ప్రశ్నలు సంధించడం జర్నలిజం బాధ్యత అయితే, ప్రతి పౌరుడి గొంతును గౌరవించడం పాలకుల బాధ్యత.

ప్రభుత్వానికి కొన్ని సూటి ప్రశ్నలు....?

ప్రెస్ స్టిక్కర్ల వినియోగంపై చూపుతున్న శ్రద్ధను వీఐపీ లోగోలు, అనధికారిక సైరన్లు, నిబంధనలకు విరుద్ధమైన హారన్ల నియంత్రణపైనా చూపిస్తారా? అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు మాత్రమే కాకుండా, అర్హులైన ఇతర మీడియా ఉద్యోగుల వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు ఏ చర్యలు తీసుకుంటారు? మీడియా సంస్థల్లో కనీస వేతనాలు, వేతన బోర్డు సిఫారసులు, ఉద్యోగ భద్రత అమలవుతున్నాయా లేదా అని కార్మిక శాఖ తనిఖీలు చేస్తోందా? జర్నలిస్టులకు జీతాలు చెల్లించని, ఉద్యోగుల హక్కులను ఉల్లంఘించే మీడియా యాజమాన్యాలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? జర్నలిస్టుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, కుటుంబ భద్రతకు మరింత పటిష్ఠమైన విధానం ఎప్పుడు తీసుకొస్తారు?

మీడియా సంస్థల పోషణ భుజాన వేసుకున్న జర్నలిస్టులు....

నేడు మెయిన్ స్ట్రీమ్ మీడియా అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రింట్, సాటిలైట్ ఛానల్స్ యాజమాన్యాలు ప్రధాన నగరాల, జిల్లా, నియోజక, మండల స్థాయి నుంచి నెలవారీ టార్గెట్లు పెట్టి డబ్బు పోగుచేసుకుంటున్నవి. మరోకోన్ని కాలమానాలు, డైరీలు, వార్షికోత్సవాలా సాకుతో వ్యాపార ప్రకటనల టార్గెట్లు, కొన్నిమీడియా సంస్థలు అక్రిడేషన్ కార్డులకు డబ్బులు వసూలు చేస్తున్నవికూడా ఉన్నాయి వీటి సంఘతి ఏమిటి?ఇగ మండల విలేకర్లు నెలవారీ యాజమాన్యలకు తక్కువలో 300నుంచి 1000రూపాయల వరకు యాజమాన్యలకు చెల్లించే జర్నలిస్టులు ఉన్నారు ఇది సర్కార్ కు తెలియదు అనుకోవడం పొరపాటే అవుతుంది.

ప్రెస్ స్టిక్కర్ తొలగించడం సులభమే కావచ్చు.

కానీ జర్నలిస్టుల జీవితాల్లోని ఆర్థిక అస్థిరతను తొలగించడం అంతకంటే ముఖ్యం. గుర్తింపు కార్డు ఇవ్వడం ప్రభుత్వ విధానంలో ఒక భాగం కావచ్చు. కానీ ఆ గుర్తింపు పొందిన వ్యక్తి గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించడానికి కూడా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలి.

చివరగా ఒక్క మాట..!

ప్రెస్ అనే పదం వాహనంపై కనిపించడం కంటే, జర్నలిస్టు గొంతులో ప్రజల సమస్యలు వినిపించడం ముఖ్యం. వాహనంపై స్టిక్కర్ ఉందా లేదా అని చూసే వ్యవస్థ కంటే, జర్నలిస్టు కుటుంబానికి నెలాఖరులో జీతం అందుతోందా లేదా అని చూసే వ్యవస్థ ప్రజలకు, ప్రజాస్వామ్యానికి మరింత అవసరం. ప్రెస్ స్టిక్కర్లపై ఆంక్షలు విధించే ప్రభుత్వం.. జర్నలిస్టుల హక్కుల విషయంలోనూ అదే చిత్తశుద్ధి చూపాలి. మీడియా యాజమాన్యాల బాధ్యతను ప్రశ్నించాలి. కార్మిక శాఖను జవాబుదారీ చేయాలి. వీఐపీ సంస్కృతికీ, సాధారణ పౌరుడికీ చట్టం ఒకటేనని నిరూపించాలి. ప్రెస్ గుర్తింపును నియంత్రించడం మాత్రమే కాదు.. ప్రెస్ స్వరాన్ని, జర్నలిస్టుల బతుకును, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత కాదా?

చెప్పాల్సింది చాలా ఉంది....
చదవాల్సింది మిగిలే ఉంది...
సకినాల సుధాకర్ పటేల్.
సీనియర్ జర్నలిస్టు.

కివీస్ ఆశలపై వర్షం నీళ్లు

డీఎల్ఎస్‌తో భారత్‌కు సిరీస్‌లో రెండో విజయం!

న్యూజిలాండ్‌పై భారత్‌కు 4 పరుగుల తేడాతో విజయం

డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితం తేల్చిన వర్షం

కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేసిన భారత బౌలర్లు

గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో మెరుపు ప్రదర్శన

ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో భారత్



వర్షం.. వికెట్ల పతనం.. ఉత్కంఠభరిత పోరు! చివరకు డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో భారత్ విజయం సాధించింది. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత భారత బౌలర్లు అదరగొట్టి కివీస్‌ను 134 పరుగులకే కట్టడి చేశారు. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడినా.. చివర్లో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతి భారత్‌కు విజయాన్ని అందించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను భారత పేసర్లు ఆరంభంలోనే దెబ్బతీశారు. అఖిబ్ నబీ రెండు వికెట్లు తీసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అన్షుల్ కాంబోజ్ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డారిల్ మిచెల్ మాత్రం పట్టుదలగా ఆడాడు. 104 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించే ప్రయత్నం చేశాడు. గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్ ఎక్కువసేపు నిలవలేకపోయారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 31 పరుగులతో రాణించాడు. చివరకు 41 ఓవర్లలో కివీస్ 134 పరుగులకు ఆలౌటైంది. గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా.. అఖిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా.. విరాట్ కోహ్లీ 7 పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23, శ్రేయస్ అయ్యర్ 30 పరుగులు చేసి ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో భారత్ కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన సమయంలో వర్షం మొదలైంది. ఎంతసేపటికీ ఆట తిరిగి ప్రారంభం కాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. డీఎల్ఎస్ లెక్కల ప్రకారం భారత్ 4 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. చివరి వరకు పోరాడిన కివీస్‌కు నిరాశే ఎదురైంది.

కివీస్‌పై చెలరేగిన గుర్నూర్ బ్రార్..
జవగళ్ శ్రీనాథ్ తర్వాత అరుదైన ఘనత

వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత యువ ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ బ్రార్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 30 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ఫలితంగా కివీస్ జట్టు 134 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ గడ్డపై ఒక భారత ఫాస్ట్ బౌలర్ నమోదు చేసిన రెండో అత్యుత్తమ గణాంకాలు ఇవి. 2003లో ఆక్లాండ్‌లో జవగళ్ శ్రీనాథ్ (4/23) నెలకొల్పిన రికార్డు అగ్రస్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. ఆరంభం నుంచే భారత పేసర్లు చెలరేగడంతో న్యూజిలాండ్ 53 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో డారిల్ మిచెల్ (55), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (31) ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే శాంట్నర్‌ను ఔట్ చేసిన గుర్నూర్ బ్రార్ ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ తర్వాత కివీస్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. గుర్నూర్ బ్రార్ తన స్పెల్‌లో టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్, శాంట్నర్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. అతనికి తోడుగా అక్షర్ పటేల్, అఖిబ్ నబీ, అన్షుల్ కంబోజ్ తలో రెండు వికెట్లు తీయడంతో కివీస్ ఇన్నింగ్స్ ముగిసింది. 5 వన్డేల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచేందుకు భారత్ ఇప్పుడు 135 పరుగులు చేయాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు గుర్నూర్ 7 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు.



కివీస్‌పై 'కింగ్' కోహ్లీ

పాంటింగ్ ప్రపంచ రికార్డు బద్దలు!

టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వెల్లింగ్టన్‌లోని సెల్లో బేసిన్ రిజర్వ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను అధిగమించి కివీస్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 135 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీ 7 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు కోహ్లీ, పాంటింగ్ ఇద్దరూ న్యూజిలాండ్‌పై 1,971 పరుగులతో సమంగా ఉన్నారు. తాను ఎదుర్కొన్న రెండో బంతికే బౌండరీ బాదిన కోహ్లీ, పాంటింగ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ ఈ మైలురాయిని 51 మ్యాచ్‌ల్లోని 50 ఇన్నింగ్స్‌లలో చేరుకోగా, విరాట్ కోహ్లీ కేవలం 38 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనత సాధించడం విశేషం. పాంటింగ్ కివీస్‌పై 45.83 సగటుతో 6 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 1,978 పరుగులతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్‌పై 2,000 వన్డే పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచే సువర్ణావకాశం కోహ్లీ ముందుంది. కివీస్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ, పాంటింగ్ తర్వాత సచిన్ టెండూల్కర్ (1,750), కుమార్ సంగక్కర (1,568), సనత్ జయసూర్య (1,519) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో కోహ్లీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. తన ఐపీఎల్ జట్టు ఆర్సీబీ సహచరుడైన జాకబ్ డఫ్ఫీ బౌలింగ్‌లో కవర్ పాయింట్ వద్ద క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇదే సిరీస్‌లోని తొలి వన్డేలో, వన్డే ఫార్మాట్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13,000 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా కూడా కోహ్లీ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.

బాల్ ట్యాంపరింగ్ కుట్ర.. ఆ ముగ్గురికే కాదు, జట్టు మొత్తానికీ తెలుసు: ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా అప్రతిష్టపాలు చేసిన 2018 నాటి 'శాండ్‌పేపర్ గేట్' ఉదంతంపై ఆ జట్టు మాజీ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా సంచలన ఆరోపణలు చేశాడు. ఈ బాల్ ట్యాంపరింగ్ కుట్ర గురించి కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే కాదని, పర్యటనలో ఉన్న జట్టు సభ్యులందరికీ ముందే తెలుసని బాంబు పేల్చాడు. తన ఆత్మకథ 'సబ్రీ'లో ఈ విషయాలను వెల్లడించాడు. ఈ పుస్తకంలోని కొన్ని కీలక భాగాలను ఆస్ట్రేలియా వార్తాపత్రికలు ప్రచురించడంతో ఎనిమిదేళ్ల నాటి ఈ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఖవాజా తన పుస్తకంలో.. "ఆ తప్పు మా అందరిదీ. కేవలం బ్యాటర్లు, బౌలర్లు లేదా సహాయక సిబ్బంది మాత్రమే కాదు. మేమంతా అందులో భాగస్వాములమే" అని స్పష్టంగా పేర్కొన్నాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ కెమెరాకు చిక్కిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఘటనకు ముందే పోర్ట్ ఎలిజబెత్ (ప్రస్తుతం గెబెర్హా)లో జరిగిన టెస్టులోనే జట్టు శాండ్‌పేపర్‌ను ఉపయోగించిందని ఖవాజా ఆరోపించాడు. బంతిని ఒకవైపు రఫ్‌గా మార్చేందుకు డ్రెస్సింగ్ రూమ్‌లో బహిరంగంగా చర్చలు జరిగాయని, ఆ క్రమంలోనే శాండ్‌పేపర్ సమర్థవంతమైన మార్గమని తేలిందని వివరించాడు. ఈ విషయం తెలిసిన తర్వాత అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, తనకు పూర్తి వివరాలు తెలియాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించినట్లు ఖవాజా గుర్తు చేసుకున్నాడు. అప్పట్లో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) జరిపిన విచారణలో ఈ కుట్ర గురించి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్-కెప్టెన్ డేవిడ్ వార్నర్, బాన్‌క్రాఫ్ట్‌లకు మాత్రమే ముందస్తు సమాచారం ఉందని తేల్చింది. ఈ ముగ్గురిపై చర్యలు తీసుకుంది. స్మిత్, వార్నర్‌లపై 12 నెలల నిషేధం విధించగా, బాన్‌క్రాఫ్ట్‌పై 9 నెలల వేటు వేసింది. స్మిత్ తన కెప్టెన్సీని కూడా కోల్పోయాడు. ఆ సమయంలో జట్టులో ఉన్న ప్రస్తుత టెస్ట్ కెప్టెన్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లియాన్ వంటి బౌలర్లు తమకు ఈ కుట్ర గురించి ఏమీ తెలియదని గతంలోనే స్పష్టం చేశారు. కేప్‌టౌన్ టెస్టు తర్వాత కేవలం ముగ్గురు ఆటగాళ్లపై నిందలు మోపడం సరికాదని, జట్టు మొత్తం సమష్టి బాధ్యత తీసుకోవాలని తాను సహచరులను కోరినట్లు ఖవాజా తెలిపాడు. "ఈ పనిని మేమంతా ఒక జట్టుగా చేశాం. ఏం జరుగుతుందో మా అందరికీ తెలుసు" అని డ్రెస్సింగ్ రూమ్‌లో చెప్పినట్లు పేర్కొన్నాడు. ఈ పూర్తి నిజం చాలా ఏళ్ల క్రితమే బయటకు వస్తుందని తాను భావించానని, దీన్ని బయటపెట్టే వ్యక్తిని తాను కావాలనుకోలేదని అన్నాడు. ఖవాజా ఆరోపణలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందించింది. తమ విచారణ ప్రక్రియపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అయితే ఈ అంశంపై ఏదైనా కొత్త, సంబంధిత సమాచారం ఉంటే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. ఖవాజా ఆత్మకథ 'సబ్రీ' వచ్చే వారం విడుదల కానుండటంతో ఈ వివాదం ఎలాంటి మలుపులు తీసుకుంటుందోనని క్రీడాలోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



ఐపీఎల్‌లో సంచలన ట్రేడ్.. పంజాబ్‌కు హార్దిక్, ముంబయికి అర్ష్‌దీప్!

హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్‌కు వెళ్లేలా ట్రేడింగ్ పత్రాల ప్రక్రియ పూర్తి

అర్ష్‌దీప్ సింగ్ ముంబయి ఇండియన్స్‌కు బదిలీ కానున్నట్లు సమాచారం

బీసీసీఐ, ఐపీఎల్ పాలక మండలి ఆమోదం రావాల్సి ఉంది

విష్ణు వినోద్ ఈ ట్రేడింగ్‌లో భాగం కాదని స్పష్టత

ముంబయి తరపున 39 మ్యాచ్‌ల్లో హార్దిక్ కెప్టెన్సీలో 15 విజయాలు



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు కీలక ఆటగాళ్ల బదిలీకి రంగం సిద్ధమైంది. టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్ (పంజాబ్ కింగ్స్) జట్టులోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ ట్రేడింగ్‌లో భాగంగా ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ముంబయి ఇండియన్స్‌కు చేరనున్నాడు. ఈ బదిలీకి సంబంధించిన ప్రాథమిక పత్రాల ప్రక్రియ పూర్తయినట్లు ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. అయితే బీసీసీఐ, ఐపీఎల్ పాలక మండలి నుంచి అధికారిక ఆమోదం రావాల్సి ఉంది. ఆ తర్వాతే ఆటగాళ్ల బదిలీతో పాటు లావాదేవీకి సంబంధించిన తుది మొత్తాన్ని ప్రకటించనున్నారు. నవంబర్ 17న ఆటగాళ్ల రిటెన్షన్ గడువు ముగియనున్న నేపథ్యంలో పాండ్యాను జట్టులోకి తీసుకునేందుకు పంజాబ్ కింగ్స్ ఆసక్తి చూపినట్లు గతంలో వార్తలు వచ్చాయి. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ వంటి జట్లను వెనక్కి నెట్టి పంజాబ్ ఈ ఒప్పందం దిశగా ముందడుగు వేసినట్లు సమాచారం. తొలుత ఈ ట్రేడింగ్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ పేరు కూడా ఉన్నప్పటికీ, తాజా ఒప్పందంలో అతడికి చోటు లేదని ఐపీఎల్ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ బదిలీతో ముంబయి ఇండియన్స్‌తో హార్దిక్ పాండ్యా రెండో విడత ప్రయాణానికి తెరపడనుంది. 2024 సీజన్‌కు ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి అతడిని ముంబయి నగదు ఒప్పందంలో తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2024లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ముంబయి, 2025లో ప్లేఆఫ్స్‌కు చేరింది. 2026 సీజన్‌లో తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. హార్దిక్ కెప్టెన్సీలో ఆడిన 39 మ్యాచ్‌ల్లో ముంబయి 15 విజయాలు, 24 పరాజయాలు నమోదు చేసింది. మరోవైపు అర్ష్‌దీప్ సింగ్ 2019 నుంచి పంజాబ్ కింగ్స్‌తో కొనసాగుతున్నాడు. ఆ జట్టు తరఫున నిలకడగా రాణించడం ద్వారా భారత జట్టులో చోటు సంపాదించాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న అర్ష్‌దీప్.. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. హార్దిక్, అర్ష్‌దీప్ ఇద్దరూ 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. అయితే హార్దిక్ ఫిట్‌నెస్ పంజాబ్ కింగ్స్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఐపీఎల్ 2026 తర్వాత వరుస గాయాల కారణంగా అతడు పొట్టి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇటీవల షిన్ గాయం కారణంగా ఆస్ట్రేలియా-ఏతో జరిగిన భారత్-ఏ వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇదే కారణంతో రానున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం బరోడా జట్టులోనూ చోటు దక్కించుకోలేకపోయాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ మోహ్సిన్ ఖాన్‌తో మార్చుకోవాలని పంజాబ్ తొలుత భావించినట్లు సమాచారం. అయితే ఆ ఆలోచనలో మార్పు రావడంతో స్టోయినిస్‌ను 2027 సీజన్‌కు కొనసాగించే అవకాశముంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ రెండు కంటే ఎక్కువ మంది ఆటగాళ్లతో కూడిన భారీ ట్రేడింగ్‌పై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందాలకు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం లభించిన తర్వాతే అధికారిక ప్రకటనలు వెలువడనున్నాయి. ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది. ఆటగాళ్ల రిటెన్షన్ గడువును బీసీసీఐ నవంబర్ 17కు పొడిగించింది. తొలుత నిర్ణయించిన గడువు నవంబర్ 15న భారత్-న్యూజిలాండ్ ఐదో వన్డేతో కలిసిరావడంతో ఈ మార్పు చేసింది.



43 ఏళ్లలో కూడా తరగని అందం.. నెట్ సారీలో త్రిష అందాలు!

అందానికి అందం.. అద్భుతమైన అభినయంతో 43 ఏళ్ల వయసులో కూడా తరగతి అందంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో త్రిష కృన్ ష్ణ కూడా ఒకరు. తమిళ్, తెలుగు చిత్రాలలో నటిస్తూ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా వరుసగా అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ మరింత పాపులారిటీ సంపాదించుకున్న ఈమె ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా తన అధికారిక ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్న ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాబాయ్ వైయస్ జార్జి రెడ్డి కుమారుడు అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్ తో జరిగింది. గురువారం సాయంత్రం చెన్నైలోనే ఒక హోటల్లో క్రైస్తవ మత సంప్రదాయం ప్రకారం జరిగిన ఈ వివాహ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందులో తమిళనాడు సీఎం విజయ్ తో పాటు త్రిష ,కేటీఆర్, జగన్ వంటి వారు సందడి చేశారు. ఈవెంట్లో త్రిష తన అవుట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా ఈ వేడుకకు ఆమె స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఈ ఫోటోలను తాజాగా తన అధికారిక ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో ఈమె అందం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.



'వారణాసి' చేస్తూ ఈ ప్రయోగం ఎందుకు పీసీ?

హాలీవుడ్లో వరుస సినిమాలు సిరీస్లు చేస్తున్న ప్రియాంక చోప్రా జోనాస్ను టాలీవుడ్ జక్కన్న రాజమౌళి 'వారణాసి' సినిమా కోసం తీసుకు వచ్చిన విషయం తెల్సిందే. వారణాసిలో ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో, రాజమౌళిపై ఉన్న నమ్మకంతో ప్రియాంక చోప్రా నటించేందుకు ఓకే చెప్పింది. వారణాసి సినిమా కమిట్ అయిన సమయంలో ప్రియాంక చోప్రా ఇక వరుసగా హిందీ సినిమాలు చేసే అవకాశం ఉందని అంతా భావించారు. ఆ సమయంలో ఒకటి రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఇప్పటి వరకు ప్రియాంక చోప్రా హిందీలో కొత్త సినిమా చేస్తున్న సంగతి అధికారికంగా బయటకు రాలేదు. హాలీవుడ్లోనే సినిమాలు, సిరీస్లను కంటిన్యూ చేస్తూ వస్తోంది. వారణాసి తర్వాత బాలీవుడ్లో ప్రియాంక చోప్రా హీరోయిన్గా మరిన్ని సినిమాలు నటిస్తుందా అనేది చూడాలి. హిందీలో, ఇతర ఇండియన్ భాషల్లో ఇప్పటి వరకు సినిమాలకు కమిట్ కాలేదు కానీ ప్రియాంక చోప్రా ఒక మరాఠి సినిమాను నిర్మించేందుకు రెడీ అవుతోంది. సరిగ్గా పదేళ్ల క్రితం ప్రియాంక చోప్రా తన తల్లి మధు చోప్రాతో కలిసి 'వెంటిలేటర్' అనే మరాఠీ సినిమాను నిర్మించింది. ఆ సినిమా చిన్న బడ్జెట్తో రూపొంది పెద్ద విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సమయంలో వెంటిలేటర్ సినిమాను అయిదు కోట్ల లోపు బడ్జెట్తో నిర్మించినట్లు సమాచారం. ఆ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ చేసేందుకు దర్శకుడు రాజేష్ మాపుస్కర్ ప్లాన్ చేశాడు. ఇటీవల రాజేష్ మాపుస్కర్ చెప్పిన కథ నచ్చడంతో ప్రియాంక చోప్రా, మధు చోప్రాలు సీక్వెల్ను నిర్మించేందుకు రెడీ అయ్యారని తెలుస్తోంది. మధు చోప్రా ఈ మొత్తం నిర్మాణ బాధ్యత తీసుకుంటుంది. అయితే ప్రియాంక చోప్రా మాత్రం ప్రమోషన్ సమయంలో సమర్పకురాలిగా కనిపించబోతుంది.

ఫెస్టివ్ వైబ్.. ఎలిగెంట్ లుక్లో మృణాల్ సోయగాలు..

ఫెస్టివల్స్ మొదలయ్యాయి అంటే చాలు సెలబ్రిటీలు అందంగా, సాంప్రదాయంగా ముస్తాబవుతూ అభిమానులకు కన్నుల విందుగా కనిపిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే దంతేరాస్ సందర్భంగా తెలుగు ప్రేక్షకులను సీతామహాలక్ష్మి పాత్రతో కట్టిపడేసిన మృణాల్ ఠాకూర్ తన అధికారిక ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ప్రత్యేక వైరల్ గా మారుతున్నాయి. చీరకట్టులో కనిపించి తన ఎలిగెంట్ లుక్కుతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సీమ గుజ్రాల్ కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన ఐవరీ కలర్ డిజైనర్ సారీ కట్టుకొని , తన లుక్ తో అభిమానులను ఆకట్టుకుంది. ఈ జార్జెట్ చీర పై క్లిష్టమైన పైస్లీ ఎంబ్రాయిడరీ డిజైన్ తో రూపొందించారు. మొత్తం అద్దాల పనితనం , పూసల అమరిక చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. దీనికి మ్యాచింగ్ గా స్ట్రాపీ స్లీవ్ లో నెక్ లైన్ కలిగిన హెవీ మిర్రర్ వర్క్ బ్లౌజ్ జత చేసింది. ఈ ఔట్ ఫిట్ లో మృణాల్ తన లుక్ ను మరింత రాయల్ గా మార్చడానికి మెడలో మ్యాచింగ్ హెవీ చౌకర్ నెక్లెస్ ధరించి పెద్ద చెవిపోగులతో తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. మొత్తానికైతే దంతేరాస్ స్పెషల్ సందర్భంగా తన లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఎలిగెంట్గా కనిపించి అభిమానుల హృదయాలను దోచుకుంది .అంతేకాదు మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన శారీలో దీపావళి మొత్తం మీలోనే కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. 2012లో ముజ్ సే కుచ్ కెహెతి.. ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా నటన రంగంలోకి అడుగుపెట్టిన ఈమె.. 2014లో విట్టిదండు అనే మరాఠీ చిత్రం ద్వారా నటిగా వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత హిందీ, తెలుగు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. తెలుగు సినిమా విషయానికొస్తే 2022లో హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీతారామం. ఈ చిత్రం ద్వారా వెండితెరకు సీతామహాలక్ష్మి పాత్రతో పరిచయమై అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఏకంగా భారీ బ్లాక్ బాస్టర్ విజయం అందుకోవడంతో వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి.





ఔత్సాహిక నటీమణులకు ఈ నటి జర్నీ పర్ఫెక్ట్ కేస్ స్టడీ

బికినీ వేయమని లేదా హద్దుమీరి ఎక్స్ పోజ్ చేయాలని దర్శకనిర్మాతలు ఒత్తిళ్లు తెస్తే వెంటనే దానికి ఒప్పుకోవాలా? కొందరు కథానాయికలకు ఈ విషయంలో అభ్యంతరాలున్నాయి. బోల్డ్ ఫోటోషూట్లు లేదా మితిమీరిన గ్లామర్ ఎలివేషన్ కి అందరూ అంగీకరించలేరు. బాలీవుడ్ లో 12 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ నటి కృతి సనన్ ఇటీవల జాతీయ మీడియా వేదికగా తన వ్యక్తిగత ఎదుగుదల- ఆత్మవిశ్వాసంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తను కెరీర్ ఎప్పుడో ప్రారంభించినా కానీ, ఇటీవల వచ్చిన -కాక్‌టైల్ 2-లో తప్ప బికినీలో నటించలేదని కృతి తెలిపారు. ఈ చిత్రంలోని బికినీ సీన్ గురించి ప్రస్తావిస్తూ.. గ్లామర్ రంగంలో ఒక నటిగా తన ఆలోచనా విధానం కాలక్రమేణా ఎలా మారిందో స్పష్టంగా చెప్పుకొచ్చారు. కృతి సనన్ తన వ్యాఖ్యలలో ప్రధానంగా మానసిక పరిణతికి ప్రాధాన్యత ఇచ్చారు. ఎనిమిదేళ్ల క్రితం తన కెరీర్ ప్రారంభ దశలో ఇటువంటి సన్నివేశంలో నటించాల్సి వస్తే తాను ఎంతమాత్రం సౌకర్యవంగా ఫీలయ్యేదాన్ని కానని ఓపెన్‌గా అంగీకరించారు. వయస్సు పెరగడం.. పరిశ్రమలో సంపాదించిన అనుభవం.. స్వీయ వ్యక్తిత్వంపై ఏర్పడిన నమ్మకమే ఈ రోజు తనను ఈ స్థాయి సెల్ఫ్ అగ్రీ దిశగా నడిపించాయని వివరించారు. శరీర ఆకృతి గురించి మాట్లాడుతూ కృతి ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చారు. కేవలం శారీరక దారుఢ్యం కలిగి ఉండటం కంటే.. ఒక వ్యక్తి తన శరీరంలో పూర్తి సహజంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే అత్యంత కీలకమైన అంశమని నొక్కి చెప్పారు. బాహ్య సౌందర్యం కంటే అంతర్గత ఆత్మవిశ్వాసమే నిజమైన సౌకర్యాన్ని.. ధైర్యాన్ని అందిస్తుందని కృతి సనోన్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా.. నటన - కెరీర్ విషయంలో తనకు తానే అతిపెద్ద విమర్శకురాలినని కృతి పేర్కొన్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA